Regd. No. M. 2118.

సంపుటం 48 సంచిక 134

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

గురువారం 5-10-1961 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర పత్రిక వారపత్రిక చదువుచున్నారా?
కుటుంబంలో ప్రతి వ్యక్తికి చదువదగిన కథలు, వ్యాసాలు ఎన్నో ఉన్నాయి!!
మీరు వెంటనే చందా పంపండి.

ఆంధ్రపత్రిక వార్షిక చందాలు

		రూ.	అణా
[illegible]	...	28	00
[illegible]	...	14	00
[illegible]	...	7	00
[illegible]	...	2	50
[illegible]	...		7
[illegible]	...		13

(వేరుగా కలుపుకొని పంపించబడును)

అంతర్యుద్ధం వచ్చిన సరే ఇంకా దేశ విభజనకు ఒప్పుకోడం కల్ల

ఇప్పటి కనుభవించే దుష్ఫలితాలు చాలని ప్రధాని శ్రీ నెహ్రూ హెచ్చరిక

జాతీయ సమైక్యతా తీర్మానానికి భారత కాంగ్రెస్ సంఘం ఏకగ్రీవ మోదం

మధుర, అక్టోబర్ 5:

అంతర్యుద్ధం వచ్చినాసరే ఇంకా దేశవిభజనను సహించేదిలేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ నిష్కర్షగా ప్రకటించారు.

అఖిలభారత కాంగ్రెసు సంఘం ఇవాళ ఉదయం ఏకగ్రీవముగా మద్రాస్ ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రతిపాదించిన జాతీయ సమైక్యతా తీర్మానమును ఆమోదించారు. ఈ తీర్మానమునకు వచ్చిన సవరణలు ఉపసంహరించుకొనుటో, నిరాకరించబడుటో జరిగింది.

"దేశవిభజన దుష్ఫలితాలను అనుభవిస్తూనే వున్నాము. ఏమైనా ఇక దేశ విభజనను సహించేదిలేదు. అంతర్యుద్ధము వచ్చినాసరే విభజనకు మాత్రము అంగీకరించేదిలేదు. ఈ విషయంలో రాజీ అనేమాట లేదు అని జాతీయ సమైక్యతా తీర్మానముపై మాట్లాడుతూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ చెప్పారు.

విభజనవల్ల లోలం: సుబ్రహ్మణ్యం హెచ్చరిక

ప్రత్యేక ద్రవిడవాదు లాంటి ప్రాంతాలను ఏర్పరుస్తూదె లాన్ని విధంగా విభజించినా అల్లకల్లోలం తప్పదనీ, దేశ ఆర్థికవ్యవస్థ కూలిపోగలదనీ మద్రాస్ ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశంలో జాతీయ సమైక్యతా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ హెచ్చరించారు.

కొందరు ప్రత్యేక ద్రవిడవాదు కావాలని కోరటానికి కారణం ప్రస్తుత దేశ కాలపరిస్థితులు అర్థచేసుకోలేక పోవటమూ సంకుచిత దృక్పథమూ అని ఆయన అన్నారు.

అమెరికాలోని దక్షిణ ప్రాంతాల వారు స్వాతంత్ర్య సముపార్జనానంతరం విడిపోవాలని కోరి ఉండి కూడ విడిపోవటం నష్ట దాయకమని త్వరలోనే తెలుసుకున్నారనీ, కటారుగా విడిపోవటం కాంగో యావత్తు [illegible] ఆర్థికవ్యవస్థ కూలిపోగలదని గుర్తించిన వెంటనే రాజ్యసమితి కటాంగా విభజనకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటున్నదనీ శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా వివరించారు. ప్రత్యేక ద్రవిడవాదు కోరేవారు ఆ కోరికలోని ప్రమాదాలను గుర్తించాలనీ, దేశ విభజనను ఎంతకైనా తెగించి నిరోధించాలనీ ఆయన అన్నారు.

ప్రాంతీవారు ప్రాంతీభావాలను విడనాడలేరనీ అందువల్ల సోవియట్ భావాల విషయంలో యువజనులలోనే మార్పు తీసుకొనిరావాలనీ ఆయన అన్నారు.

జాతీయ ఔషధాలను తీర్చేవిధంగా విద్యను సంస్కరించాలని ఆయన అన్నారు.

విద్యలోనే భాషాసమస్యకూడ ఉందనీ, హిందీ భాషావాదులు హిందీ వ్యాప్తి చేసే ఆదుర్దాలో ఉన్మాదంతో వ్యవహరించక మిగిలినభాషలవారి ముద్దుతనూ విశ్వాసాన్నీ పొందాలనీ హిందీ ప్రవేశపెట్టినందువల్ల ప్రాంతీయభాషల అభివృద్ధి దెబ్బతినదనే విషయం స్పష్టం చేయటం ద్వారానే విశ్వాసం చూరగొనవచ్చునని ఆయన అన్నారు.

1965 తరువాతికూడ ఔన్నత్యమైనంతకాలం ఆంగ్లభాషను అధికారభాషగా ఉంచాలనే సూచనను ఆయన హర్షించారు. ఎంతకాలం ఇంగ్లీషు ఉంచాలో హిందీభాష లేక ఇతర భాషలుమాట్లాడేవారు నిర్ణయించాలనిఆయన అన్నారు. హిందీ మాట్లాడేవారు దక్షిణాదిభాషలలో – శ్రీమతి ఇందిరా గాంధీకి వలెనే ఒకభాషను నేర్చుకోవటానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు.

దేశ వ్యక్తి దెబ్బతినకుండా ఉండేందుకుగాను రాజకీయపక్షాలు, వాటి నాయకులూ ఒక ప్రవర్తనా నిబంధనావళి నేర్పాటు చేసుకోవాలని తీర్మానం అభ్యర్థిస్తున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ప్రాంతీయ అసమతులు తొలగించేవిధంగా భావికాలంలో స్థాపించనున్న పరిశ్రమల స్థలనిర్ణయం చేయాలని ఆయన అన్నారు.

భూకంపం

కొలకటా, అక్టోబరు 4: గత అర్ధరాత్రి దాటిన కొద్దిసేపటికి ఇక్కడ రెండు సెకండ్ల సేపు భూమి కంపించింది. ఆస్తులకు జరిగిన నష్టం ఇంకా తెలియలేదు. కిటికీలు టపటపకొట్టుకున్నాయి. ఇలా రావడం 10 నెలలలో ఇది ఏడవసారి.

—"ఎలాగండీ రిబ్బను కొలవటానికి ఇలా తీసి పట్టుకునేసరికల్లా ఆయనాక త్రిరిలో కట్టు కున్న కత్తిరించేస్తూంటే ఎలా! ఇదేం ప్రారంభోత్సవం కాదని చెప్పండి—"

అమృతసర్ లోని ఆర్యసమాజ మందిరంలో 48 గంటల ప్రాయోపవేశం సాగించి గాంధిజయంతినాడు దీక్ష విరమించిన యోగిరాజ్ నూర్యదేవ్. దీక్షావిరమణ సమయంలో పలువురు మిత్రులు పూలదండలు వేసి సత్కరించారు

సమితి తాత్కాలిక కార్యదర్శిని భద్రతామండలే సూచించాలి

మీనన్ వాదం: రష్యా, అమెరికాల ప్రతిపాదనలకు భారత్ వ్యతిరేకత

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్), అక్టోబరు 5:

ఐక్యరాజ్యసమితి సచివాలయ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి నియామకం విషయంలో త్వరలో ఒక సమాధానానికి రావలసిందని అమెరికా, రష్యాలకు భారతరక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ గత రాత్రి విజ్ఞప్తిచేశారు.

భద్రతామండలే తగు సిఫారసు చెయ్యదగునని భారత్ అభిప్రాయపడుతున్నట్లు ఆయన పునరుద్ఘాటించారు కూడా.

హామర్ షెల్డ్ మృతివల్ల సమితికి ఏర్పడిన చిక్కులను పరిష్కరించి సమితి అవల సంప్రతింపులు జరుగుతున్న సమయంలో శ్రీ మీనన్ సమితిలో అంతర్జాతీయ సమస్యలపై చర్చలో పాల్గొంటూ కమ్యూనిస్టు పాశ్చాత్య, తటస్థ రాజ్యవర్గాల ప్రతినిధులతో కార్యదర్శి త్రియాన్ని నియమించాలనే రష్యా ప్రతిపాదనకు భారత్ వ్యతిరేకతను విశదపరిచారు. ఈ పథకానికి రష్యనులు యిప్పుడు తిలోదకాలు యిచ్చి భారతనే తాను విశ్వసిస్తున్నా నన్నారు.

అగ్రరాజ్యాలమధ్య రాజీపడటంపై ఎక్కువ సమాధానం పొసగే ఏర్పాటు సైనా భారత్ బలపరచగలదంటూ మరికొంత రోజులలోనే ఏకాభిప్రాయ సమాధానం సంభవంగా గలదనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

సమితి సారథి నియామక సమస్యను సమితి సర్వ ప్రతినిధిసభ తేల్చుకోగల దనేపాశ్చాత్యరాజ్యాల వాదనను కూడా శ్రీ మీనన్ వ్యతిరేకించారు.

సమితి తాత్కాలిక వ్యవహార నిర్వహణాధికారికి చాలామంది సహాయకులు వుండవచ్చునని అన్నారు. వీరిని ఆయనే నియమించవచ్చునని భావించారు. పాశ్చాత్య రాజ్యాలకూడా ఇట్టి అభిప్రాయాన్నే పొందివుండడం గమనార్హం.

విమాన ప్రమాదంపై దర్యాప్తు పశ్చాత్త

శ్రీ హామర్ షెల్డ్ మృతికి దారితీసిన పరిస్థితులపై సర్వాంగీణ పరిశీలనా అని భారత్, ఘనా, యుగోస్లావియా, సైప్రస్, ఇథియోపియా, ఫ్రాన్స్ లలో చేసివున్న ప్రతిపాదనలను ఆయన ప్రస్తావించి, సమితి సర్వ ప్రతినిధిసభ, ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకోవలసిందని సూచించారు.

అధికారిక బాధ్యతల నిర్వహణలో ఆసువులుబాసిన వారి విషయంలో సమితి తగు శ్రద్ధ వహించదన్నారు.

శ్రీ మీనన్ పడినందువల్ల త్వరలో న్యూయార్క్‌లోని ఒక ఆస్పత్రిలో చేరిపోతున్నారు. అందుచేత అనుకున్నదానికంటే చాలా ముందు ఆయన ప్రసంగించారు. ఆపరేషన్ చెయ్యవలసి వుంటుందని న్యూయార్క్‌లోని ఒక సర్జను అన్నారు.

వలసవాదుల నిర్మూలనలో గత ఒకటి, రెండేళ్లలో సమితి గణనీయమైన కృషి నిర్వహించిందన్నారు.

భారత్ సమస్యదేశాల స్వాతంత్ర్యాన్ని అభిలషిస్తున్నదన్నారు. మధ్య ఆఫ్రికా సమాఖ్య జాతి వివక్షణ ఘోరతరమైనదని గుర్తించిన ఐక్యరాజ్యసమితి కటాంగా విభజనకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటున్నదనీ శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా వివరించారు. ప్రత్యేక ద్రవిడవాదు కోరేవారు ఆ కోరికలోని ప్రమాదాలను గుర్తించాలనీ, దేశ విభజనను ఎంతకైనా తెగించి నిరోధించాలనీ ఆయన అన్నారు.

ప్రాంతీవారు ప్రాంతీభావాలను విడనాడలేరనీ అందువల్ల సోవియట్ భావాల విషయంలో యువజనులలోనే మార్పు తీసుకొనిరావాలనీ ఆయన అన్నారు.

జాతీయ ఔషధాలను తీర్చేవిధంగా విద్యను సంస్కరించాలని ఆయన అన్నారు.

విద్యలోనే భాషాసమస్యకూడ ఉందనీ, హిందీ భాషావాదులు హిందీ వ్యాప్తి చేసే ఆదుర్దాలో ఉన్మాదంతో వ్యవహరించక మిగిలినభాషలవారి ముద్దుతనూ విశ్వాసాన్నీ పొందాలనీ హిందీ ప్రవేశపెట్టినందువల్ల ప్రాంతీయభాషల అభివృద్ధి దెబ్బతినదనే విషయం స్పష్టం చేయటం ద్వారానే విశ్వాసం చూరగొనవచ్చునని ఆయన అన్నారు.

అంగోలాలో అమానుషత్వం

అంగోలాలో ఐక్యరాజ్యసమితి పాలనను ఆయన ఖండిస్తూ కాంగోలో కంటే అక్కడపరిస్థితులు దుర్భరంగా వున్నవన్నారు. పిల్లలు దాసీలుగా మార్చి వేయబడుతున్నారని, నెల నెలా 10 వేలమంది జేశంనుంచి పరారీ అవుతున్నారని చెప్పారు.

ప్రజోద్యమాలను అణచడానికి ఫ్రాన్స్, పోర్చుగల్‌కు వాటి మిత్రరాజ్యాలు ఇయుధాలు సమకూర్చడాన్ని ఆయన ఖండించారు.

కాంగోలో భారతసేనలు నిర్వహించినపాత్రను ఆయన ప్రస్తావించి, రెడ్ క్రాస్ శిక్షణలపై వామ కొల్పులు జరిపినట్లుగా చెయ్యబడిన ఆరోపణలను ఖండించారు.

ఎన్నికలపై ఆస్ట్రేలియా ఆరోపణలు జరగరని విశ్వసిస్తే భారత్ [illegible] శ్రీ మీనన్ వెల్లడించారు. మానవ హక్కుల కమిషన్ ప్రమాద కరమన్నదనీ ప్రమాదకరమనీ ఆయన వర్ణించారు.

ఘోర ప్రమాదం

[illegible] 4: [illegible] ఆరుగురు మృతి చెందారు. [illegible] ప్రమాదకరమైనదని ఆయన అన్నారు.

రష్యా తిరిగి [illegible] పరీక్షలు [illegible] ఆక్షేపించారు.

సమష్టివివరణ సమితి సూత్రాలకు విరుద్ధం

న్యూజిలెండ్ ప్రతినిధి హెచ్చరిక: చిన్నరాజ్యాల కర్తవ్యం వివరణ

సమితికార్యాలయం న్యూయార్క్, అక్టోబర్ 5:

ఆర్థికసహకారం పేరిట ఐరోపాలో దుష్టకూటాలు ఏర్పడడాన్ని న్యూజిలెండ్ ప్రతినిధి శ్రీ ఏ. డి. మెకింటోష్ నిన్న ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభలో విమర్శించి, సమితి ప్రణాళికకే అవి విరుద్ధమనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

ఐరోపా సమష్టి వివరణ వ్యవహారమంటూ పేలెత్తి చూపకపోయినప్పటికీ కొన్ని ఆర్థిక కూటాలలో పరిణామాలు ఆందోళనకరంగా వున్నవని, సమితిలోని విశ్వజనీనత గౌరవించబడుతున్నట్లు లేదని శ్రీ మెకింటోష్ అన్నారు.

రాజకీయ లక్ష్యాలపట్ల తమ నానుభూతి పొందిన మిత్రరాజ్యాలు వేరుబాటుకు దారితీసే విధానాలను అవలంబించే పక్షంలో న్యూజిలెండ్ తెగువ చూపి వ్యవహరించవలసి వుంటుందని హెచ్చరించారు.

ప్రస్తుత రాజకీయ సంక్షోభంనుంచి సమితిని గట్టెక్కించడంలో చిన్న రాజ్యాలు ప్రముఖపాత్ర వహించగలవని కూడా ఆయన అన్నారు. చిన్న రాజ్యాలు సమితి తమకేమి చెయ్యగలదో చెప్పడంకాక సమితికి తామే విధంగా సహాయపడగలమో తెలియజెప్పడం మంచిదన్నారు. అవి రాజీ [illegible] ప్రతిష్టకు భంగకరంగా రాజీ పడవలసిన పనిలేదన్నారు. అంతర్జాతీయ వ్యవహార నిర్వహణలో సమాన ప్రదర్శన, పట్టింపుల పడలింపు జరిగేందుకు సహకారం పడవచ్చునని తెలియజేశారు.

శ్రీ మెకింటోష్ [illegible] అన్నారు:

"రాజకీయంగా సంక్షోభ ఎప్పుడివున్న ఈ తరుణంలో సమితిబలం, అధికారం అతి ముఖ్యమైనవి. అయితే దానిశక్తి, పటిమా కార్యనిర్వహణశాఖ బలంపై ఆధారపడి వుంటుంది. అందుచేత శాఖను బలోపేతపరచే ఏ ప్రయత్నాన్నయినా న్యూజిలెండ్ వ్యతిరేకిస్తుంది.

"కార్యదర్శిత్రియ నియామక ప్రతిపాదనను, అటువంటి మరికొన్ని సూచనలను మేము వ్యతిరేకించడానికి కారణాలివే.

"కాగా సిద్ధాంతరీత్యా కూడా రష్యా ప్రతిపాదన ఆమోదయోగ్యం కాదు. సమితి కార్యనిర్వహణ నిష్పక్షిపాతంగా జరగాలనే లక్ష్యానికి కూడా అది భిన్నంగా వున్నది. చిన్న రాజ్యాలు అట్టి లక్ష్య విధ్వంసానికు వీలవ్వగూడదు."

కమ్యూనిస్టుల నిర్గమనం

కోమింటాంగ్ చైనాప్రతినిధి ప్రసంగించేందుకై వేదికపైకు వెళ్లగానే నిరసన సూచనగా కమ్యూనిస్టు రాజ్యాల ప్రతినిధులు సోవియెట్ ప్రతినిధుల నాయకత్వంలో సభనుంచి నిష్క్రమించారు.

కోమింటాంగ్ చైనా ప్రతినిధులు [illegible] మర్యాదకు ప్రాతినిధ్యం వహించరని సోవియెట్ వాదిస్తూ వున్నది.

కమ్యూనిస్టు రాజ్యకూటానికి ఇట్టి నిర్గమనం మామూలే.

ఇంతకుముందు లిబియా ప్రతినిధి డాక్టర్ ఫెకిని మాట్లాడుతూ సువర్చిష్టమైన సమితి ప్రపంచశాంతి భద్రతలకు ముఖ్య సాధనమని, అందుచేత హామర్ షెల్డ్ పానే మరొకరిని త్వరగా నియమించడం చాలా అవసరమని చెప్పారు. సమితి సమర్థతతో, నిష్పక్షిపాతంగా పని చెయ్యాలంటే ఒక ప్రధాన కార్యదర్శి పని చెయ్యడమే తీసివన్నారు.

లోగడ ప్రాంచి అల్జీరియాపాటవపరీక్షలను ఖండించిన లిబియా యిప్పుడు రష్యా పరీక్షలను నిరసిస్తున్నదని స్పష్టం చేశారు.

పాలస్తీనా అరబ్ శరణార్థుల సమస్యను న్యాయంగా పరిష్కరించవలసిన ఆవశ్యకతను ఆయన విమర్శించారు. ఇజ్రేల్‌లోని అరబ్ అల్ప సంఖ్యాక వర్గంపట్ల విచక్షణ నివారించాలని కోరారు.

కోమింటాంగ్ చైనా విదేశాంగ మంత్రి శ్రీ షేన్ చాంగ్ హువాన్ మాట్లాడుతూ తాము స్వతంత్ర చైనా జాతీయతను చిన్నమని చెప్పుకొన్నారు. సమితి లక్ష్యాలకు, ప్రణాళికకు అర్థులు కాని వారిని సమితిలోచేర్చ యత్నించడాన్ని ఆయన ఖండించారు.

భారత ప్రజాసంక్షేమానికి కాంగ్రెస్ వేసిన అద్భుత వ్యూహం

ఎన్నికల ప్రణాళికపై ప్రధానమంత్రి సమర్థన

భారతదేశంలోని అపారమైన ప్రజాసీకంయొక్క సంక్షేమానికి అద్భుతమైన 'వ్యూహరచన'గా ఎన్నికల ప్రణాళికను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అభివర్ణించారు. దాదాపు అరుగంటల చర్చ అనంతరం, అఖిలభారత కాంగ్రెస్ సంఘం నేటి రాత్రి ఈ ప్రణాళికను స్వల్పసవరణలతో ఆమోదించింది.

ఎన్నికల ప్రణాళిక, కేవలం ఎన్నికలను గెలవటంకోసమే గాకుండా, ప్రజలకు విషయపరిచయాన్ని కలిగించగల మహత్తర సాధనంగా ప్రధానమంత్రి పేర్కొన్నారు.

ఈ ప్రణాళిక ఉదాత్తపరిభాషతో ఆయా అంశాలను సమంగా చర్చించిందని ఆయన అన్నారు.

పార్టీ తన ప్రాతిపదికవిధానాన్ని వివరిస్తూ జాతిపట్ల భక్తిప్రపత్తులతో వ్యవహరించడం అత్యంత ప్రధానమైన ధర్మమని స్పష్టంచేసింది.

ఎన్నికల ప్రణాళికకు ప్రతిపాదించబడిన యితర సవరణలను ఉపసంహరించుకోవటమో లేదా నిరాకరించటమో జరిగింది.

ఎన్నికల ప్రణాళికను ఆమోదించవలసినదిగా కోరే యీ తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ యింకా ఈ విధంగా తెలియజేశారు. "మనము ఎన్నికల్లో పోటీచేసే గెలవటానికే చేస్తాము. అది యథార్థమే. అయితే ఎన్నికల్లో గెలవటం లేదా ఓడిపోవటం అనేది స్వల్ప విషయం. మనము అంతకంటే యింకా బృహద్విషయాలను గురించి యోచిస్తున్నాము. 44 కోట్ల ప్రజలకు మనము సేవచేయవలసి ఉంది. అది చాలా గొప్ప సంగతి. మనము లక్ష్యిస్తున్న యీ లక్ష్యాలపై పొట్లపట్టాలు పట్టకొని తీసుకుపోండి.

కాంగ్రెసు ప్రణాళికను యీ విశాల దృక్పథంతో అవగాహనచేసుకోవాలి. ఈ ప్రణాళికతోపాటు మన పంచవర్ష ప్రణాళికలు సరియైన పంథాను వ్యక్తికి రిస్తున్నాయి. మూడవ ప్రణాళిక పార్టీ ప్రణాళిక ఎంతమాత్రం కాదు. అది జాతీయప్రణాళిక అయినా దాని తయారీలోను ఆచరణలోను కాంగ్రెసు ప్రధాన భూమికను నిర్వహించింది.

ప్రపంచ చరిత్రలో అపూర్వమైన ప్రజాస్వామిక ప్రణాళిక

ఇది మనము కొత్తగా కనిపెట్టిందేమీ కాదు. ఇతరులు చేసినదానిని మనము కొత్తగా ఆచరిస్తున్నాము. అంటే, ప్రజాస్వామ్య సరిలిసమాజంలో మన ఈ ప్రయత్నం, ఈ తరహా యత్నాల్లో ప్రప్రథమమైన విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలి. తమకుతోచిన విధముగా దీనిని ఆచరించిన కమ్యూనిస్టు దేశాలు ఉన్నాయి. కొన్ని పెట్టుబడిదారీదేశాలు కూడా దీనిని [illegible] పాటించాయి. కాని ప్రజాస్వామిక పద్ధతి ప్రణాళికను యింతవరకు ఎవరూ తలపెట్టి ఉండలేదు. మనము పూనుకున్న యీ పని నిజంగా అద్భుతమైనది. మన యీ యత్నాన్ని ప్రపంచం అంతా ఎంతో ఔత్సుక్యంతో కనిపెట్టి చూస్తున్నది. కొందరికిది కడుపుమంటగాకూడా ఉన్నదని చెప్పవలసి వచ్చినందుకు విచారిస్తున్నాను.

ఇందులో మనము విజయులము కాగలమనీ అవుతామనికూడా గత కొద్ది సంవత్సరాల అనుభవాన్ని బట్టి స్పష్టమయింది. అయినా ముందు ముందు మనమెంతో కష్టపడి పనిచేయవలసి ఉంది. పైగా అంతే శీఘ్రంగా తెమిలేది గూడా కాదు. ఎంతకాలం పట్టేది నాకే తెలియదు. కాని నాలుగవ ప్రణాళిక అందానికి ప్రధాన అవరోధాన్ని మనము అధిగమిస్తామనే నేను భావిస్తున్నాను. అప్పటికీ గూడా ఈ పని సుకరం కాబోవటంలేదు. అయితే పెద్ద పెద్ద అడ్డంకులను అధిగమించటంలో మనము కృతకృత్యులమవుతాము.

"మురికి పేటలను తగులబెట్టాలి"

మురికి పేటల నిర్మూలనకు యీ ప్రణాళికలో ప్రాధాన్యం యివ్వాలన్న సభ్యులసూచనను ప్రధానమంత్రి అంగీకరించారు. బాలల సంక్షేమ కార్యక్రమాలకుకూడా ప్రాధాన్యం యివ్వాలి. మురికి పేటలనుసరించి మరికొంత స్పష్టంగా మన ప్రణాళికలో సూచించాల్సి అన్నారు.

మురికి పేటల నిర్మూలనను వాటిని తగులబెట్టటమే అత్యుత్తమమైన మార్గమంటూ ప్రజలు అలాంటి మురికి కూపాలలో ప్రవేశించే కొంతకాలం పాటు అగ్ని బయటనివశించటం మంచిదని నెహ్రూ సూచించారు. అటూ ఆగ బయలు ఉండటానికి తాత్కాలిక ఏర్పాటు కొన్ని చేయవచ్చునన్నారు. మురికి పేటలను తొలగించటానికి వ్యక్తిగతమైన పరులైన కొందరు అడ్డంకిగా ఉన్నారని చెప్పుతూ అందువలన [illegible] ఉన్నారని చెప్పుతూ అందువలన [illegible] ఉండటానికి తాత్కాలిక ఏర్పాటు కొన్ని చేయవచ్చునన్నారు. మురికి పేటలను తొలగించటానికి వ్యక్తిగతమైన పరులైన కొందరు అడ్డంకిగా

సవరణ నోటీసు

తేది 1-10-1961 ఆంధ్రపత్రిక 2 వ పేజీ 6 వ కాలములో బి. పురుషోత్తమ & కంపెనీ, వాలంటరీ లిక్విడేటర్సు, 2/19, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1, వారి చేత ప్రకటింపబడిన హిందూపూరు వెజిటబుల్ ఆయిల్స్ & రిఫైనరీస్ లిమిటెడ్ వారి కోటేషనులో మొదటి పంక్తి "1956 కంపెనీల చట్టం విషయంలో" అని ప్రకటింపబడినదానిని "1956 కంపెనీల చట్టం విషయంలో" అని సవరించి చదువుకొనగోరడమైనది.

బహిరంగ ప్రకటన

1961 సం॥ నకు తెలంగాణా పట్టభద్రుల నియోజకవర్గముయొక్క యెన్నికల జాబితాలు తయారు.

ఇందువలన తెలియపరుచున దేమనగా:

1. మహబూబ్‌నగర్, నల్లగొండ, ఖమ్మం, వరంగల్, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలు గల తెలంగాణా పట్టభద్రుల నియోజకవర్గముయొక్క యెన్నికల జాబితాలు తయారుచేయుటకు ప్రారంభింపబడినవి.

2. ఇందుకు సంబంధించిన దరఖాస్తు ఫారములు పొందగోరువారు, వరంగల్ కలెక్టర్ ఆఫీసునుండి, ఆఫీసుపని వేళలలో, పనిదినములలో ఫారము ఒకటికి 0-10 న. పైసల వంతున చెల్లించి పొందవచ్చును. (టైపుచేసిన, సైక్లోస్టయిల్ చేసిన లేక వ్రాతమూలకమైన ఫారములుకూడా నిరాక్షేపణగా వాడవచ్చును.)

3. సదరు యెన్నికల జాబితాలలో తమపేరు రిజిస్టరుకొనదగు ప్రతివ్యక్తియు తమపేర్లు జాబితాలో చేర్చదలచుకొన్న యెడల, 1960 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలెక్టర్స్ రూల్సునకు జతపర్చియున్న 18-వ ఫారములో తమదరఖాస్తుపూర్తి చేసి 1961 నవంబరు 7 తేదీకిముందుగా యీ క్రింది సంతకందారు ఆఫీసునకు చేరునట్లు, లోగడ యెన్నికలజాబితాలో తమపేరు ఉన్నను లేకున్నను అందుతో నిమి తములేకుండా, ప్రస్తుతపు జాబితాలో తమపేరు చేర్చుటకై, పంపగోరడమైనది.

4. (ఎ) యూనివర్సిటీ పట్టభద్రుడు తనదరఖాస్తునకు తన ఒరిజినల్ డిగ్రీలు గాని, డిప్లొమా సర్టిఫికేటులు గాని లేక ధృవపర్చబడిన కాపీలు గాని జతపర్చవలసరం లేదు. దరఖాస్తు ఫారములోగల 2-వ ప్యారగ్రాఫ్‌లోని స్టేట్ మెంటునతృప్తి పర్చునట్లుగా తనవిభిన్నమైన ఋజువు చూపిన చాలును. లోగడ యెన్నికల జాబితాలో తమపేర్లు చేర్చినవిధము లేక యూనివర్సిటీ పట్టభద్రుల రిజిస్టర్డు పట్టీలో తమపేరు చేర్చియున్నవైనము నిదర్శనముగాచూపిన చాలును.

(బి) పట్టభద్రులకి సమానమైన అర్హతలు గలవారుమాత్రము, తమదరఖాస్తులోని 2-వ ప్యారగ్రాఫ్‌పందున్న స్టేట్ మెంటును తృప్తిపర్చుటకై తమ డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికేట్ కాపీ సర్టిఫికేటులు జతపర్చవలసియుండును. దరఖాస్తులు జతపర్చవలసిన వారు తమ జాబితాలో తమపేరు ఉన్నను లేకున్నను అందుతో నిమి తములేకుండా ప్రస్తుతపు జాబితాలో తమపేరు చేర్చుటకై, పంపగోరడమైనది.

4. (ఎ) యూనివర్సిటీ పట్టభద్రుడు తనదరఖాస్తునకు తన ఒరిజినల్ డిగ్రీలు గాని, డిప్లొమా సర్టిఫికేటులు గాని లేక ధృవపర్చబడిన కాపీలు గాని జతపర్చవలసరం లేదు. దరఖాస్తు ఫారములోగల 2-వ ప్యారగ్రాఫ్‌లోని స్టేట్ మెంటునతృప్తి పర్చునట్లుగా తనవిభిన్నమైన ఋజువు చూపిన చాలును. లోగడ యెన్నికల జాబితాలో తమపేర్లు చేర్చినవిధము లేక యూనివర్సిటీ పట్టభద్రుల రిజిస్టర్డు పట్టీలో తమపేరు చేర్చియున్నవైనము నిదర్శనముగాచూపిన చాలును.

(బి) పట్టభద్రులకి సమానమైన అర్హతలు గలవారుమాత్రము, తమదరఖాస్తులోని 2-వ ప్యారగ్రాఫ్‌పందున్న స్టేట్ మెంటును తృప్తిపర్చుటకై తమ డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికేట్ కాపీ సర్టిఫికేటులు జతపర్చవలసియుండును. దరఖాస్తులు జతపర్చవలసిన వారు తమ జాబితాలో తమపేరు ఉన్నను లేకున్నను అందుతో నిమి తములేకుండా ప్రస్తుతపు జాబితాలో తమపేరు చేర్చుటకై, పంపగోరడమైనది.

ఎలెక్టరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు, వరంగల్, 30-9-61 } తూర్పు తెలంగాణా పట్టభద్రుల నియోజకవర్గము.

ఎలెక్టరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు, వరంగల్, 30-9-61 } తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ నియోజకవర్గం.

ప్యాకరీలచట్టం ఉలంఘన

రామచంద్రపురం, సెప్టెంబరు 30. తూర్పుగోదావరిజిల్లా మండపేట గ్రామంలోని అనోకోకలప, రంపపు కోతమిల్లు (సామిల్లు)ను నిర్వహిస్తున్న తాళ్ళపాలెం నివాసి శ్రీ బోడా వెంకట రత్నంపై 1948 ఫ్యాక్టరీల చట్టానికి విరుద్ధంగా వ్యవహరించినందుకు రామచంద్రపురంలోని జిల్లామునసబ్ మేజస్ట్రేటు యీనెల 26 వ తేదీన ఐదువందల రూపాయలు జరిమానా విధించారు. ఈ నేరాలను ఇక్కడి లేబర్ ఆసిస్టెంట్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం పట్టుకొన్నారు. (స్వ. వి)

కస్టమ్సు అండ్ సెంట్రల్ ఎక్సైజు కలక్టర్ ఆఫీసు, హాండిచ్చేరి-1.

సవరణ నోటీసు

పైఅడ్రసుతో DA-1880(2)/61 నెంబరుతో 25-9-61 నేదీ సోమవారం ఆంధ్రపత్రిక, 2 వ పేజీ, 3 వ కాలములో ప్రకటించియున్న ప్రకటనలో అమ్మకమునకున్న సరకుల వివరములు క్రింది 2 వ లాటు గడియారముల మొత్తము సుమారు 521 వీసులని పొరబాటున ప్రకటింపబడినదానిని "421" వీసులు అని సవరించి చదువుకొన గోరడమైనది.

బహిరంగ ప్రకటన

1961 సం॥ నకు తూర్పు తెలంగాణా ఉపాధ్యాయుల నియోజకవర్గము యొక్క యెన్నికల జాబితాలు తయారు:

ఇందువలన తెలియపర్చున దేమనగా:

1. నల్లగొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాలుగల తూర్పు తెలంగాణా ఉపాధ్యాయుల నియోజకవర్గము యొక్క యెన్నికల జాబితాలు తయారుచేయుటకు ప్రారంభింపబడినవి.

2. ఇందుకు సంబంధించిన దరఖాస్తు ఫారములు పొందగోరువారు, వరంగల్ కలెక్టర్ ఆఫీసునుండి, ఆఫీసుపని చేయు వేళలలో, పనిదినములలో ఫారము 1 కి 0-10 న. పైసలు వంతున చెల్లించి పొందవచ్చును. (టైపుచేసిన, సైక్లోస్టయిల్ చేసిన లేక వ్రాతమూలకమైన ఫారములుకూడా నిరాక్షేపణగా వాడవచ్చును.)

3. సదరు యెన్నికల జాబితాలో తమపేరురిజిస్టరుకొనదగు ప్రతివ్యక్తియు తమపేర్లు జాబితాలో చేర్చదలచుకున్న యెడల, 1960 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలెక్టర్స్ రూల్సునకు జతపర్చియున్న 19-వ ఫారములో తమదరఖాస్తు పూర్తిచేసి 1961 నవంబరు 7 వ తేదీకి ముందుగా యీ క్రింది సంతకముదారు ఆఫీసునకు చేరునట్లు, లోగడ యెన్నికల జాబితాలో తమపేరు ఉన్నను లేకున్నను అందుతో నిమి తములేకుండా ప్రస్తుతపు జాబితాలో తమపేరు చేర్చుటకై, పంపగోరడమైనది.

ఎలెక్టరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు, వరంగల్, 30-9-61 } తూర్పు తెలంగాణా ఉపాధ్యాయ నియోజకవర్గం.

తెండరు ప్రకటన

నాగార్జునసాగరం ఎడమకాలువకు సంబంధించిన యీ దిగువ వివరించిన పనులకై "ఎ" తరగతి కంట్రాక్టరులనుండియు, ఇంజనీయరింగు సంస్థలనుండియు సీలుచేయబడిన తెండర్లు ఆహ్వానింపబడుచున్నవి.

పూర్తి వివరములు, తెండరుపట్టికలు, స్పెసిఫికేషన్‌లు మరియు ప్లానులు తెండరువేయవలసిన పబ్లిక్ వర్క్స్ శాఖా సూపరింటెండింగు ఇంజనీయరు, నాగార్జునసాగర్ ఎడమకాలువ సర్కిల్, మిరియాలగూడ, కార్యాలయమునుండి పొటు ఒకటికి అమ్మకపుపన్నుతో సహా రు. 16-32 న. పై. రాతికట్టడపుపనికిని, రు 8-16 న. పై. మట్టిపనికిన్ని, బ్యాంకుడ్రాఫ్టు పే అండ్ అకౌంట్సు ఆఫీసరు II, విజయపురి (ఉత్తరం) నకు డిమాండ్ డ్రాఫ్టురూపములో చెల్లించి 6-11-61 తేది తరువరి కార్యాలయము తెరిచియుండుదినములలో ఉ॥ 11 నుండి సా॥ 4-30 గంటలవరకు పొందవచ్చును. తెండరు పత్రములకి పెట్టుకొనే దరఖాస్తులు పైకార్యాలయానికి 5-11-61 తేదీలోగా చేరవలయును. బ్యాంకుడ్రాఫ్టు లేకుండా పంపుదరఖాస్తులంగీకరింపబడవు.

తెండర్లు ది 13-11-61 తేది మ॥ 3 గంటలవరకు స్వీకరింపబడును. అదేరోజు సా॥ 4 గంటలకు అవి తెరువబడును.

క్రమ సంఖ్య	పనివివరము	పని పూర్తిచేయుగడువు	బయానా రొక్కము	సెక్యూరిటి డిపాజిటు అగ్రిమెంటు బాండు పై సంతకము చేయునపుడు దాఖలు చేయవలసిన రొక్కము
1	2	3	4	5
1.	ఫుట్ బ్రిడ్జి లేక నడకవంతెన కట్టడము పైను 638-00 మైలు 13 లో	12 నెలలు	రు 771	రు 771
2.	పైను 1201, మైలు 23 లో అండర్ టన్నెలు కట్టడము	,,	రు 11,667	రు 11,667
3.	పైను 2196, మైలు 42 లో కాల్వబ్రిడ్జి కట్టడము	,,	రు 2,624	రు 2,624
4.	పైను 1771-00 మైలు 34 లో అండర్ టన్నెలు కట్టడము	,,	రు 6,346	రు 6,346

తెండరు పంపువారు యీ దిగువ నుల్లేఖింపబడిన పత్రములను దాఖలు చేయ కోరుచున్నాము.

1. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు.
2. తెండరు ఇచ్చువారిచేత పనిచేయుచున్నితియందున్న యంత్రములజాబితా.
3. లోగడ చేకొనినపనులు, వాటినిపెంచివేర్చినకాలము, మొత్తము విలువ.
4. వారివద్దనున్న సాంకేతికనిపుణుల జాబితా, తెండరుకై ఒకసారి చెల్లించిన రొక్కము విపరిస్థితులలోనైనను వాపసు యివ్వబడదు.

నాగార్జునసాగర్ కౌలువ సర్కిల్, మిరియాలగూడ, నల్లగొండజిల్లా, ఆంధ్రప్రదేశ్. } (సం) బి. సత్యనారాయణ, సూపరింటెండింగు ఇంజనీయరు.

ఢిల్లీలో జరిగిన డేవిస్‌కప్ అటలసందర్భంలో రాయబారి గాల్‌బ్రేత్ భార్య చీట్లు తీస్తున్నది. చిత్రంలో రాయబారి గాల్‌బ్రేత్, శ్రీ సురజిత్‌సింగ్ మజీతియాగూడా వున్నారు.

క్రీడారంగం

3- గోల్సుతో మహారాష్ట్రపై మద్రాసు విజయం

ఎగ్జిబిషన్ హాకీ పోటీ

మద్రాసు, అక్టోబరు 3:

రాజేంద్రసింహా స్టేడియంవద్ద ఈ సాయంత్రం జరిగిన ఎగ్జిబిషన్ హాకీ పోటీలో 3-1 గోల్సు తేడాతో మహారాష్ట్ర జట్టుపై మద్రాసు జట్టు విజయం సాధించింది.

మొదటి అయిదు నిముషాలు మహారాష్ట్రజటు తన ప్రావీణ్యాన్ని చూపించింది. కాని మద్రాసుజట్టు ప్రతిఘటన ముందు అది ఎందుకూ కొరగాకుండా పోయింది. 25 నిముషాలయేసరికి మద్రాసుజట్టు రెండుగోల్సు చేసింది. విరామం తరువాత 17 నిముషాలకి మహారాష్ట్ర జట్టులోని గయక్వాడ్ ఒక గోలు చేశాడు. విరామం తరువాత 25 నిముషాలకి మద్రాసు ఒకగోలుచేసి విజయం సాధించింది.

పోటీలలో నేడు ఆడిన అయిదు మ్యాచీల ఫలితాలు ప్రకటించారు.

ఎస్. రామస్వామి (ఎఫ్. ఎ. సి. టి.)-రామభార్గవా (ఢిల్లీ) బి. ఎ. ఎఫ్. గ్రామ్-ఆర్. ఎస్. పాయ్, సుదర్శన్-శంకరకుటి, ఎస్. కె. సుందరరావు-జోస్‌చండీ, ఖులదీప్-బాలాక్ (ముందు పేర్కొన్నవారు గలిచారు.)

అంతర్విశ్వ విద్యాలయ బాస్కెట్‌బాల్ పోటీలు

మద్రాసు, అక్టోబరు 3: అంతర్విశ్వ విద్యాలయాల దక్షిణమండలం బాస్కెట్‌బాల్ పోటీలు నవంబరు చివరివారంలో జరుగుతాయి. అక్టోబరు 20 వరకు దరఖాస్తులు పంపుకోవచ్చు.

నెల్లూరు జిల్లా ఆటలపోటీలు

రివెన్యూ ఉద్యోగులకు

నెల్లూరు, అక్టోబరు 1: నెల్లూరు జిల్లా రెవిన్యూ ఆటలపోటీలు నెల్లూరు పోలీసుమైదానములో గత 24 వ జరిగినది. నెల్లూరుజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ చెంచురామానాయుడు అధ్యక్షతక్రింద జరుపబడినది. కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు శ్రీ కె. సత్యనారాయణ బి. ఎ. తో లిపలుకులతో సభ ప్రారంభించబడినది. జిల్లాకలెక్టరు శ్రీ మజరుల్ హక్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఆటలప్రాధాన్యాన్ని తెలియపరిచారు.

విభిన్న క్రీడలలో ఉత్తీర్ణులైనవారికి జిల్లాపరిషత్తు అధ్యక్షుడు బహుమతుల నందజేశారు. డిప్యూటీ తహశీలుదారు శ్రీ బి. లాజరస్ వందన సమర్పణతో సభ ముగిసింది. ఈ సంవత్సరము కె. సత్యనారాయణ ఎమ్. మూర్తి నయ్య (రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు నెల్లూరు) జింకానా ఈవెంట్సులో బహుమతులు పొందారు. డివిజనల్ ఛాంపియన్‌షిప్ (42 పాయింట్స్‌తోటి) నెల్లూరు డివిజన్ సాధించింది.

నెల్లూరుజిల్లా రెవిన్యూ ఆటల పోటీలలో ఉత్తీర్ణులైనవారు

టెనిస్ (సింగిల్స్)

విన్నర్స్: శ్రీ టి. జె. జానకి రామయ్య, కందుకూరు డివిజన్.

డబుల్స్

కావలి డివిజన్: శ్రీ జె. మునిరత్నము అండు పార్టనర్.

బ్యాటు మింటన్

కలెక్టరు యూనిట్: శ్రీ ఎ. సుందర రామయ్య, కె. రాదయ్య, కె. లక్ష్మణ, డి. సుబ్బరాయుడు, పి. యస్. రామచంద్రయ్య.

చెడుగుడు

నెల్లూరు డివిజన్: శ్రీ ఐ. కమలాకర్ కె. ఎల్. కొంతారావు, పి. రామమూర్తి, ఎస్. జగన్‌మోహనరావు, బి. శంకరయ్య, జేసువా, వి. బక్కయ్య.

టగ్ ఆఫ్ వార్: నెల్లూరు డివిజన్.

లాంగు జంప్

గూడూరు డివిజన్: శ్రీ వి. కన్నయ్య.

నెల్లూరు డివిజన్: ఎమ్. ఎఫ్. రహమాన్.

హైజంప్

గూడూరు డివిజన్: శ్రీ వి. కన్నయ్య.

నెల్లూరు డివిజన్: ఎమ్. ఎఫ్. రహమాన్.

మైలు రేసు

నెల్లూరు డివిజన్: శ్రీ ఎమ్. ఎఫ్. రహమాన్.

కలెక్టరు యూనిట్: శ్రీ సాలమన్.

ప్యాసీన్ డ్రస్

క్లాస్కు ఆర్. డిఓసి ఆఫీస్ కావలి: శ్రీ ఆర్. రాఘవయ్య (బస్ కండక్టరు)

కలెక్టరు యూనిట్: శ్రీ కృష్ణయ్య అండ్ శ్రీ కృష్ణమూర్తి (హార్బనమీ అండ్ టీడీ).

జీపు రేసు

ఆర్ డిఓ కందుకూరు: జీపు డ్రైవర్.

ఆర్ డిఓ కావలి: జీపు డ్రైవర్.

రోజాపుష్ప లేహ్యము

వాతం, మలబద్ధకం, హరించి పనము తిర్గక్తిని కలిగించును. 15 రు. ... రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా కాక్యాలాగు, కాలందరు ఉచితం.

పి. శి. వీ. ఆంధ్ర కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

బహిరంగ ప్రకటన

"లలిత మినరల్స్"అను పేరుహోదాలో 96, సంబంధముదలియార్ కాలనీ, మదరాసు-28 యందున్న, పీబలవారిపల్లి, కడపజిల్లాయందును 26-12-59 లో ఆర్టికల్స్ ఆఫ్ పార్టనర్‌షిప్ ప్రకారము శ్రీ సోమయాజుల సూర్యనారాయణమూర్తి (ఎస్.ఎస్.మూర్తి) & సేనుకలిసి వ్యాపారం చేయుచుండిన అసోసియేషన్ సంస్థనుండి 3-10-61 తేదీనుండి నేను విరమించుకొన్నానియు, కొబట్టి ఇకమీద శ్రీ ఎస్. ఎస్. మూర్తిగారి వారి తరఫునగ వ్యవహరుగాని: దరు సంస్థతరఫున చేయు వ్యవహారములకు నాకెట్టిబాధ్యతి లేదని ఈప్రకటనద్వారా తెల్పడమైనది. 3-10-61 : ఎస్. ఎస్. మాధవరావు.

దులీప్ ట్రాఫీ క్రికెట్ పోటీ

తూర్పు, మధ్యమండలాల మధ్య ఈనెల 8 నుంచి ప్రారంభం

బెంగుళూరు, అక్టోబరు 3: దులీప్ ట్రాఫీ క్రికెట్ పోటీ ఈనెల 8 నుంచి మధ్య మండలం తూర్పు మండలం మధ్య బొంబాయిలో జరుగుతుందని భారతీయ క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎస్. చిన్నస్వామి నేడిక్కడ వెల్లడించారు.

ఇంతకుముందు ఈ పోటీ నాగపూరులో అక్టోబరు 7, 8, 9 తేదీలలో జరుగుతుందని ప్రకటించారుగాని, విపరీత వర్షాలు కురుస్తూండడంవల్ల వైదిగంగా మార్చారు.

ఈ పోటీలో గెలుపొందినవారు అక్టోబరులో 13 వ తేదీన పశ్చిమ మండలంజట్టుతో ఆడతారు.

దక్షిణమండల టేబుల్ టెన్నిస్‌పోటీలు

అయిదుఫలితాల ప్రకటన

ఎర్నాకులం, అక్టోబరు 3: ఇక్కడ జరుగుతున్న దక్షిణభారత మండల టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేడు ఆడిన అయిదు మ్యాచీల ఫలితాలు ప్రకటించారు.

ఎస్. రామస్వామి (ఎఫ్. ఎ. సి. టి.)-రామభార్గవా (ఢిల్లీ) బి. ఎ. ఎఫ్. గ్రామ్-ఆర్. ఎస్. పాయ్, సుదర్శన్-శంకరకుటి, ఎస్. కె. సుందరరావు-జోస్‌చండీ, ఖులదీప్-బాలాక్ (ముందు పేర్కొన్నవారు గలిచారు.)

సహకార సేద్యం రైతాంగానికి అనర్థం

స్వతంత్రపార్టీ నాయకుల విమర్శ

(స్వకీయ విలేఖరి)

వరసాపురం, అక్టోబరు 2: "ప్రజాపాలన చేయగలదని భావించిన కాంగ్రెసు ప్రభుత్వం "సోషలిజం" పేరుతో నిరంకుశ విధానాలను ప్రవేశపెడుతున్నది. వ్యక్తి స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని హరింపజేస్తున్నది. రైతులు స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. అసందిగ్ధపు పన్నుల భారంవల్ల వ్యాపారులలో అందోళన హెచ్చుతున్నది. చివరకు ప్రభుత్వమే పెద్ద పెట్టుబడిదారీ సంస్థగా తయారైనది" అని గౌ॥ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి ఇక్కడి జరిగిన సభలో ఉపన్యసించినట్లు చెప్పారు.

స్వతంత్రపార్టీ బహిరంగసభ మొన్న శుక్రవారం సాయంకాలం గాంధీ బజారులో జరిగింది. రాష్ట్ర కార్యదర్శి శ్రీ తేళ్ల కృష్ణమ్మ, ఉపాధ్యక్షుడు శ్రీ గొతు లచ్చన్న, తూర్పు గోదావరిజిల్లా కార్యక్రమం పూర్తి చేసికొని యిచ్చటి బహిరంగసభకు విచ్చేశారు. తూర్పు గోదావరిజిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షుడు, శ్రీ ఎమ్. వి. శాస్త్రి, కార్యదర్శి పి. సత్యనారాయణ, శ్రీ పతిశేషయ్య వీరివంట వున్నారు. సభకు శ్రీ పోలిశెట్టి సుబ్బారావు అధ్యక్షతవహించారు. శ్రీ పతిశేషయ్య రాష్ట్రనాయకులను పరిచయంచేశారు.

నేటి కాంగ్రెసు పరిపాలనలోని మంచిచెడ్డలను శ్రీ రామచంద్రారెడ్డి విమర్శిస్తూ, స్వతంత్రపార్టీ ఆశయాలను వివరిస్తూ ఇలాఅన్నారు: స్వతంత్రపార్టీ స్థాపింపబడి రెండు సంవత్సరాలు మాత్రమే అయింది. రాజ్యాంగవేత్తలు స్వాతంత్ర్య సమరయోధులు, త్యాగపురుషులు అయిన రాజాజీ, మునిషీ, మసానీ, ఎన్. జి. రంగా మొదలగు రాజకీయవేత్తలు నేటి కాంగ్రెసు పరిపాలనలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు సహింపలేక స్వతంత్రపార్టీ స్థాపించారు. పార్టీ, స్థాపించిన అనతి కాలంలోనే బలవత్తరమైనది. మధ్యతరగతి (ప్రజల హృదయాలలో పార్టీ హత్తుకొనివోయింది. ధనవంతులు పార్టీ అని, ముసలివాళ్ళపార్టీ అగ్రవిమర్శిస్తున్నారు. ధనవంతులు ప్రాపకం, ఆర్థిక సహాయం నేడు కాంగ్రెసు పార్టీకి ఉన్నదో, స్వతంత్రపార్టీకి వున్నదో ప్రజలకు తెలియకపోలేదు."

ప్రభుత్వం తలపెట్టిన సహకార వ్యవసాయ విధానాన్ని కూడ శ్రీ రామచంద్రారెడ్డి విమర్శించారు.

కాంగ్రెసు ప్రభుత్వ పరిపాలనలో ఏర్పడిన ద్రవ్యోల్బణాయు సహకార సేద్యంవలన దేశంలో ఏర్పడే అనర్థాలను, నిరుద్యోగ సమస్యనురించి శ్రీ తేళ్ల కృష్ణమ్మ వివరించారు.

శ్రీ రామమూర్తి కమిటీ మద్యనిషేధం పట్ల సూచించిన నిషేధాజ్ఞలను ప్రభుత్వం అమలులో పెట్టనందుకు శ్రీ గొతు లచ్చన్న విమర్శించారు. దేశంలో మద్యనిషేధం పూర్తిగ విఫలమైందని, గ్రామాల్లో, పట్టణాల్లో అన్ని కులాలవారు దీని వ్యాపారం బాహాటంగా చేస్తున్నారని చెప్పారు. మద్యపానమువలన ప్రభుత్వానికి నష్టం వచ్చుటేగాక, లక్షలాది గీతపనివారికి వృత్తి వదించి వారు అల్లాడిపోతున్నారని శ్రీ లచ్చన్న విమర్శించారు. సహకార వ్యవసాయం అమలులోనికి వస్తే ఏగైతుకు కూడ తన భూమిపై హక్కు వుండదని, ప్రభుత్వానికి కూలిగా తయారవగలడని, ఇట్టి అనర్థదాయకమైన సహకారసేద్యం స్వతంత్రపార్టీ ప్రతిఘటిస్తున్నదని తెలియజేశారు.

శ్రీయుతులు ఎమ్. వి. శాస్త్రి, వి. వి. కేశగిరిరావు మాట్లాడిన అనంతరం శ్రీ డి. ఎస్. రాజు వందన సమర్పణ జేశారు.

స్వతంత్ర పార్టీతో గణతంత్ర పొత్తు?

భువనేశ్వరి, అక్టోబరు 3: ఒరిస్సాలోని ప్రముఖ రాజకీయ పక్షాలలో రెండవదైన గణతంత్ర పరిషత్తుకు చెందిన ప్రముఖ నాయకులు 4 నుండి అక్టోబరు 6 వ బొంబాయిలో జరిగే స్వతంత్రపక్షం సమావేశానికి ప్రత్యేక ఆహ్వానంపై వెళ్ళిమన్నట్లు ఆహ్వానితుల్లో ఒకరైన ఒరిస్సా అసెంబ్లీ ప్రతిపక్షనేత నాయకుడు శ్రీ ఆర్. ఎన్. సింగదేవ్ పత్రికా ప్రతినిధులకు వెల్లడిచేశారు.

సర్వఎన్నికలు జరిగేలోగా చర్చించటానికి స్వతంత్రపక్షం పరిపక్వతకొన్ని ప్రతిపాదనలు చేసిందని, అందు నిమిత్తమై బొంబాయి వెళ్తున్నామని వారు తెల్పారు. అయితే ఆ ప్రతిపాదనల వివరాలనుమాత్రం వారు బైటపెట్టలేదు. పరిషత్తు స్వతంత్రపక్షంలో విలీనంకావాలనిలేక ఈరెండు పక్షాలమధ్య ఎన్నికల వ్యవహారానికి సంబంధించికి అంగీకారం వుండాలని చేయబడిన ప్రతిపాదనపై సమావేశంలో బహుశా చర్చలు జరుగవచ్చని సమాచారం తెలిసినవారు విశ్వసిస్తున్నారు.

లండన్, అక్టోబరు 1: బెర్లిన్ విషయంలో యుద్ధ ప్రమాదం వెనుకకు పోయినట్లైనా అనే ప్రశ్నకు సమాధానంగా బ్రిటన్ విదేశాంగ కార్యదర్శి ఎరల్ హోం 'అలాగే అనుకుంటున్నాను' అని సమాధాన మిచ్చారు. శ్రీ హోం నేడు అమెరికానుండి తిరిగి వచ్చారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ: 7; మ: 1-50; సా: 7; ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30; సా: 6; రా: 9]

శుక్రవారం, అక్టోబరు 6

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తిరంజని దూరదర్శిరి లక్ష్మీనృసింహ సుప్రభాతం 6-55 కార్యక్రమ వివరణ 7-15 వి. ఎస్. అనంతరావు: వీణ 7-40 గాంధీ మార్గము (విజయవాడనుండి రిలే) 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ అసావేరి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1- స్త్రీలకు (హిందీ) 1-30 భీమసేన్ జోషీ: ఖయాల్ 2. బి వరకు 2-10 ఉ. వా. 2-20 బి వరకు 2-30 వాతావరణ సూచన.

సా॥ 6. పౌనిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ఉర్దూలో కార్యక్రమము 7-15 గాంధీమార్గ 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసునుండి రిలే) 9-15 ఉ. వా. 9-30 భూతదయ: రూపకము (వస్యమ్యుగ పదాహారిని పురస్కరించుకొని) 9-45 సుగమ సంగీత: భజన్, గీత్ 10. బసవరాజ్ రాజగురు: ఖయాల్ ఠుమ్రీ 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥6-30 హైదరాబాద్ ఎఫ్ఎమ్. (42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎఫ్ఎమ్ 12-10 గానవహరి 12-30 ఎఫ్ఎమ్ 1-0 వి. ఎస్. అనంతరావు వీణ 1-30 ఎఫ్ఎమ్ 2-0 టేడియో సంగీత నాట్య 2-30 వాతావరణసూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-0 హైదరాబాద్ ఎఫ్ఎమ్ 6-15 గ్రామస్థుల కార్యక్రమము స్త్రీలకు రంగులరాట్నం. పిల్లల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమం, గాంధీ సుభాషితాలు 7-30 ఎఫ్ఎమ్ 9-15 నృత్యసంగీతం (విజయవాడనుండి రిలే) 9-30ఎఫ్ఎమ్10-30 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 భక్తిరంజని (హైదరాబాద్ నుండిరిలే)6-55 ప్రసార విశేషాలు 7-15 హైదరాబాద్ ఎఫ్ఎమ్ 7-40 గాంధీజీ జీవితగాథలు భజన్ 8-15 హిం. వా.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 సుగమ సంగీత్ 12-30 కార్మికుల కార్యక్రమము 1 టి. పి. హౌస్. కృష్ణమాచార్యులు: వయొలిన్ 1-30 యుగళగీతి మాధురి.

సా॥ 6 పౌనిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము స్త్రీలకు జేవీ పురాణం: పద్యపఠనము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసునుండి రిలే) 9-15 వాల్వ సంగీతం 9 30 నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 9-45 టి. పి. హౌస్. కృష్ణమాచార్యులు: వయొలిన్ 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6 50 తుది ప్రార్థనలు 7-00 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 తి. వా. 7-30 వాద్యసంగీతం (తిరుచ్చినుండి రిలే) 8-00 మధుర గీతం.

మ॥ 1-00 హిందూస్థానీ సంగీతం. 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2-00 తి. వా. 2-10 వాతావరణ సూచన.

సా॥ 5-30 ముఖవీణ: నిలయవిద్వాంసులు 5-45 గాంధీ కథ (తిరుచ్చినుండి రిలే) 6-00 భజన్ 6-05 (పాంతీయగేయి రిలే 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 తి. వా. 7-30 టి. బృంద, టి. ముక్తగాత్రం 9-00 కదంబం 9-15 వాద్యగోష్ఠి 9-30 పురుషులకు పాఠశాలలు 9-45 సంగీత సాహిత్యం టి. చౌడయ్య: వయొలిన్ 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.3 మీటర్లు)

ఉ॥ 6-45 ఎఫ్ఎమ్. 7-15 సంగీత సుందరి, 7-30 రఘుపతిరాగవ్యం తిరుపత్తూర్ సెల్వమ్మాళ్. మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం, 12-30 ప్రసార సమాప్తి, 1-00 మాదర్ విగస్పిస్త్రీలకు 1-40 గానమంజరి, 2-00 మధురగీతం.

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము, 5-50 పౌనిక ప్రకటనలు, 6-05 ఎఫ్ఎమ్, 6-15 కార్యక్రమ వివరణ, 6.20 సి. వి. కృష్ణమూర్తి, 7-15 సంగీతమాల, 7.30 ఎఫ్ఎమ్, 9-15 సంగీతం, 9-30 ప్రసంగం, 9-30 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి.

ఘోడ్రేటుధరలు

హైదరాబాద్

హైదరాబాద్, అక్టోబరు 4:

శ్రీ కాత్యాయని విద్యుగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

భారత ప్రైవేటు రంగానికి అమెరికా ఎంతో తోడ్పడుచు

రష్యా సహాయంతో పోలిక అనవసరమని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ వివరణ

బోస్టన్, అక్టోబరు 5: భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ హార్వర్డ్ విశ్వవిద్యాలయంయొక్క అధ్యాపకుల క్లబ్బు సమావేశంలో మాట్లాడుతూ, "భారత దేశం రష్యా దగ్గర్నుంచి పొందుతున్న ఆర్థిక, సాంకేతిక సహాయానికి, 140 మంది సిబ్బంది పరిశీలనానంచి పొందుతున్న ఆర్థిక, సాంకేతిక సహాయానికి బదులు ప్రత్యామ్నాయం కే లేద"ని పేర్కొన్నారు. చేంగుకు తీస్కొ తాను యివ్వగలిగినంత పరిశీలించవలసిన దేశాలను నిశ్చయించుకోవలసిన దేశాలను నిశ్చయించుకోవలసిన దేశాలను నిశ్చయించుకో

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ భాద్రపద బ॥ ఏకాదశి 1961 సం॥ అక్టోబరు 5 గురువారం
గు॥ ఏకాదశి ప. 3-55; ఆశ్లేష ప. 2-39 పర్యం తె. 4-18 ఉ॥ ద్వాదశి అక్టోబరు 6 శుక్రవారం శు॥ ద్వాదశి సా. 6-32; మఘ సా. 5-46; శేష పర్యం ఉ. 6-2 శు॥ పర్యం రా. 2-43ల 4-30 శు.

ఆంధ్రపత్రిక

ఒకరులేయని యొనరించిన
పకపక యట్రియము తన మనంబున కగు దా
పాపులను పని సేయుటకు
పకాయజుడు పరమధర్మపథముం జెల్లన్.
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ భాద్రపద బ॥ ఏకాదశి
గురువారం

ధర్మసూత్రాలు

మనుషులు సంఘశ్రేయస్సును దృష్టిలో వుంచుకొని ఎట్లా నడవాలి అన్న ప్రశ్న ఇప్పటిది కాదు; అనాదిగావుంది. అనాదిగా ఈ ప్రశ్నకు మేధావులయిన వారు, ప్రవక్తలయిన వారు సమాధానాలు చెబుతూనే వున్నారు. అయితే వారు చెప్పిన సమాధానాలు కొత్త కాలం వచ్చి భేదించిన వెంటనే పనికిరానివై పోతున్నాయి. అందువల్ల, తిరిగి మారిన కాలాన్ని దృష్టిలో పెట్టుకొని క్రొత్త ధర్మాలను సృష్టించుకోవలసి వస్తున్నది. అందుకు తగు ప్రయత్న రూపంలోనే ఇప్పుడు మన దేశంలో జాతీయఐక్యతా సమావేశం జరిగింది. దేశంలో అన్ని [illegible] జాతీయులూ వారు ఏ ధర్మపద్ధతులను అనుసరించాలో దానిలో ప్రవచించారు.

ఇక్కడ పూర్వపు పద్ధతులకు ఇప్పటి పద్ధతులకు ఒక తేడా కన్పిస్తున్నది. పూర్వం కొన్ని కులాలు, మతాలు, ధర్మాలు వున్నాయని గుర్తించి ఇవి అన్నీ ఎట్లా నడుచుకుంటే సంఘం సురక్షితమవుతుందో తేల్చబడి వుండేది. ఇప్పుడు అట్లాగాక ఆ కులాలు, భాషలు ధర్మాలు, మతాలు అన్నీ సాంఘికసమష్టి జీవనానికి విరోధి వర్గంలో చేరినవనే భావాన్ని పెంచుకొని, ఏకమత్య సూత్రాలను ఆలోచించడం జరుగుతున్నది. ఇందువల్ల ఏర్పడుతున్నది ఏమంటే యదార్థ పరిస్థితులను గమనించకగాని, లేక, ఆఉన్న యదార్థ పరిస్థితులు విరోధి వర్గంలోని వనిగాని ఊహించడం జరుగుతున్నది. ఆ కారణం చేత, ఇప్పుడు జాతీయ ఐకమత్యం కోసం జరుగుతున్న ఆలోచనలు, ఏర్పాటు చేసుకుంటున్న పద్ధతులు కొత్త ఘర్షణలకు దారితీయగలవిగా మాత్రమే రూపొందుతున్నాయి. అంతేగాని ఆ ఘర్షణలను సర్దుబాటు చేసేవిగా రూపొందడం లేదు.

అక్టోబరు 1న జాతీయ సమైక్యతా సమావేశం జరిపేసిన ప్రకటనలో ముందు "దేశంలో వైవిధ్యం వున్నది. ఆ వైవిధ్యంలో ఏకత్వంవున్నది" అని గుర్తించి చివరకు, ఆ వైవిధ్యాన్ని, ఆ వైవిధ్యంలోనిఏకత్వాన్ని దెబ్బతీసే సూత్రాలు పెలయించబడినాయి. దేశంలో వైవిధ్యం వున్నదంటే అది ఎటువంటిది? ఆ వైవిధ్యాన్ని గూర్చిన నిర్వచనం ఈ ప్రకటన మొత్తంమీద ఎక్కడా లేదు. అట్లాగేపూర్వంవున్నఏకత్వం ఎటువంటిది? ఎట్లా సాధింపబడింది అన్న విషయాన్ని గూర్చిన వివరణకూడా ఈ ప్రకటనలో లేదు. అందువల్ల ఇప్పుడు ఈ సభలో చేసిన నిర్ణయాలు అస్పష్టమైన పునాదుల మీద నిల్చినవి మాత్రమే అవుతున్నాయి.

అసలు విషయం ఏమిటో ఆలోచిస్తే, సభవారు కూడా ఆమోదిస్తున్నట్లు ఆ వైవిధ్యం అంతా భాషలమీద, మతాల మీద ఈ జాతిని నిర్మించిన వివిధ జాతుల మీద ఆధారపడి వుంది. అవి ఆధారంగానే ఐకమత్యం సాధించబడింది. కాని ఇప్పుడు ఆ భాషలను గురించిఅనుమానం అధికమైంది. మతాలను గురించి నమ్మకం సడలింది. జాతిప్రేమ ప్రాంతీయ మరభిమానంగా అయిపోయింది. అంతేగాక "సభ్యసమాజనిర్మాణం" అన్న పేరుమీద ప్రతిజ్ఞలు చేయాలని చెప్పటం వల్ల, ఇప్పుడు దేశంలో ఆ సభ్య సమాజం అంటూ ఇంకా ఏర్పడలేదని కూడా ఈ జాతీయ సమైక్యతా సంధాతలు భావిస్తున్నట్లు అర్థం అవుతున్నది. ఇక ఈసభ్యతను నిర్ణయించడానికి దానిని అమలుపరచడానికి ఒక ప్రత్యేక పరిషత్తును నియమించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నందువల్ల, దాని ద్వారా తమ ధర్మాలను అమలుపరచడానికి పూనిక సహించాలని ఆలోచన చేస్తున్నందువల్ల దేశంలో వైవిధ్యానికి ఆ వైవిధ్యంలో వున్న ఏకత్వానికి తిలోదకాలు అర్పించవలసివస్తుంది.

ఇందులో ఇంకో అర్థంకూడా వుంది. ప్రభుత్వం దేశంలో ఒకరకమైన వ్యవస్థను నిర్మించాలనుకుంటున్నది. అందుకు క్రొత్త వ్యవస్థను [illegible] వారు ఏ ధర్మపద్ధతులను అనుసరించాలో దానిలో ప్రవచించారు. అంతేగాక "సభ్యసమాజనిర్మాణం" అన్న పేరుమీద ప్రతిజ్ఞలు చేయాలని చెప్పటం వల్ల, ఇప్పుడు దేశంలో ఆ సభ్య సమాజం అంటూ ఇంకా ఏర్పడలేదని కూడా ఈ జాతీయ సమైక్యతా సంధాతలు భావిస్తున్నట్లు అర్థం అవుతున్నది. ఇక ఈసభ్యతను నిర్ణయించడానికి దానిని అమలుపరచడానికి ఒక ప్రత్యేక పరిషత్తును నియమించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నందువల్ల, దాని ద్వారా తమ ధర్మాలను అమలుపరచడానికి పూనిక సహించాలని ఆలోచన చేస్తున్నందువల్ల దేశంలో వైవిధ్యానికి ఆ వైవిధ్యంలో వున్న ఏకత్వానికి తిలోదకాలు అర్పించవలసివస్తుంది.

ఇందులో ఇంకో అర్థంకూడా వుంది. ప్రభుత్వం దేశంలో ఒకరకమైన వ్యవస్థను నిర్మించాలనుకుంటున్నది. అందుకు క్రొత్త వ్యవస్థను [illegible] వారు ఏ ధర్మపద్ధతులను అనుసరించాలో దానిలో ప్రవచించారు. ఇక్కడ పూర్వపు పద్ధతులకు ఇప్పటి పద్ధతులకు ఒక తేడా కన్పిస్తున్నది. పూర్వం కొన్ని కులాలు, మతాలు, ధర్మాలు వున్నాయని గుర్తించి ఇవి అన్నీ ఎట్లా నడుచుకుంటే సంఘం సురక్షితమవుతుందో తేల్చబడి వుండేది. ఇప్పుడు అట్లాగాక ఆ కులాలు, భాషలు ధర్మాలు, మతాలు అన్నీ సాంఘికసమష్టి జీవనానికి విరోధి వర్గంలో చేరినవనే భావాన్ని పెంచుకొని, ఏకమత్య సూత్రాలను ఆలోచించడం జరుగుతున్నది. ఇందువల్ల ఏర్పడుతున్నది ఏమంటే యదార్థ పరిస్థితులను గమనించకగాని, లేక, ఆఉన్న యదార్థ పరిస్థితులు విరోధి వర్గంలోని వనిగాని ఊహించడం జరుగుతున్నది. ఆ కారణం చేత, ఇప్పుడు జాతీయ ఐకమత్యం కోసం జరుగుతున్న ఆలోచనలు, ఏర్పాటు చేసుకుంటున్న పద్ధతులు కొత్త ఘర్షణలకు దారితీయగలవిగా మాత్రమే రూపొందుతున్నాయి. అంతేగాని ఆ ఘర్షణలను సర్దుబాటు చేసేవిగా రూపొందడం లేదు.

అక్టోబరు 1న జాతీయ సమైక్యతా సమావేశం జరిపేసిన ప్రకటనలో ముందు "దేశంలో వైవిధ్యం వున్నది. ఆ వైవిధ్యంలో ఏకత్వంవున్నది" అని గుర్తించి చివరకు, ఆ వైవిధ్యాన్ని, ఆ వైవిధ్యంలోనిఏకత్వాన్ని దెబ్బతీసే సూత్రాలు పెలయించబడినాయి. దేశంలో వైవిధ్యం వున్నదంటే అది ఎటువంటిది? ఆ వైవిధ్యాన్ని గూర్చిన నిర్వచనం ఈ ప్రకటన మొత్తంమీద ఎక్కడా

సంకుచితత్వం వదలి సమైక్యతవృద్ధిచేయాలి

కాంగ్రెస్ కార్యవర్గం విజ్ఞప్తి: ఢిల్లీ సర్వపక్ష మహాసభ నిర్ణయాలకు ఆమోదం

మధురై, అక్టోబరు 4: జాతీయ సమైక్యతపై కాంగ్రెస్ కార్యవర్గం, అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశానికి ప్రతిపాదించబడిన ఒక ముసాయిదా తీర్మానంలో, యిటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ సమైక్యతను ఈ సభ నిర్ణయాలను మొత్తంమీద ఆమోదించింది.

ప్రచ్ఛన్న యుద్ధ మేఘాలు ప్రపంచాన్నంతా కుడిపేస్తూ, మనదేశంలోగూడా అభివృద్ధి నిరోధకశక్తులు మొండితలలు పెలుస్తున్న యీ క్లిష్ట సమయంలో ప్రతిపక్షాలు, మత, భాషా, ప్రాంతీయ తత్వాలాంటి సంకుచిత భావాలకు అతీతంగా వ్యవహరిస్తూ, దేశాన్నియాత్రా సమాకరించి సంఘటిత పరచటంలో అభ్యుదయకర శక్తులతో పనిచేయాలని కాంగ్రెస్ కార్యవర్గం నిజ్ఞప్తి చేసింది.

జాతీయ సమైక్యత మహాసభలో ప్రతిపాదించబడిన వివిధ నిర్మాణాత్మక సూచనలకు ముఖ్యంగా నిత్య విధాన సంస్కరణయెక్క ప్రధానభూమికను ఉద్ఘాటిస్తూ ప్రతిపాదించబడిన సూచనను అమలు జరపాలని యీ ముసాయిదా తీర్మానం కోరింది.

భాషా సమస్యను ప్రస్తావించి, జాతీయ జీవనంలో యీ సమస్య మహా ఉత్పాతకరమైనదిగా తయారైందని యీ ముసాయిదా వ్యక్తంచేసింది. ఈ అంశంపై ఢిల్లీ సమావేశం తీసుకున్న నిర్ణయాలను ముఖ్యంగా అల్పసంఖ్యాక భాషావర్గాలకు యిచ్చిన రక్షణలను, విద్యారంగంలో ద్విభాషాసూత్ర అనుసరణను, కాంగ్రెసు కార్యవర్గం అభినందించింది. కేంద్రస్థాయిలో పరిపాలనా వ్యవహారాలకు ఇంగ్లీషుకు హిందీతో సరిసమాన స్థాయిలో కొనసాగించ దలచిందుకు హర్షం ప్రకటించింది.

రాజకీయ పక్షాల ప్రవర్తనకు, జాతీయ సమైక్యతా మహాసభరూపొందించిన నియమావళి పట్ల గూడా హర్షం తెలుపుతూ, పెంపుజేసి విస్తరింపజేయవలసిన అవసరమని కాంగ్రెస్ కార్యవర్గం యీ ముసాయిదాలో సూచించింది.

జాతీయ సమైక్యతా సాధనకు ఆర్థికాభ్యున్నతి ప్రధాన విషయమని పేర్కొంటూ ఆయా ప్రాంతాల మధ్యగల తేడాలను తొలగించటం ప్రధానాంశంగా పరిగణించినందుకు కార్యవర్గం హర్షం వెలిబుచ్చింది.

తీర్మాన పాఠం

జాతీయ సమైక్యతపై అఖిల భారత కాంగ్రెసుసంఘం సమావేశములో ప్రతిపాదించిన తీర్మానము పాఠము ఇలా వుంది:

"జాతీయ సమైక్యతా మహాసభను జరుపుటకు ప్రధానమంత్రి, దేశీయ వ్యవహారాల మంత్రి తీసుకున్న చర్యలను, జాతీయ సమైక్యతా మహాసభ తీర్మానములను అఖిలభారత కాంగ్రెస్ సంఘము వారు ఇందుమూలముగా అభినందిస్తున్నారు. దేశములో వుంటూ వున్న భిన్నత్వములో ఏకత్వమునకు ప్రాధాన్యము ఇస్తూ ఎట్టి పరిస్థితులలో గూడా ఆ ఏకత్వమును పరిరక్షించవలసిన అవశ్యకతను సంఘంవారు గుర్తించారు. మత, కుల, ప్రాంత, భాషా సంబంధమైన విచ్ఛిన్నకరశక్తులు విజృంభించి దేశ ఐక్యతకు చేటుకలిగిస్తున్నాయి. మనం యీ పరిస్థితిని వినియోగించి, ఈ శక్తులను ఎదుర్కొనుట అవసరమని జాతీయ మహాసభ సభ్యముగా అభిప్రాయపడింది. అందునిమిత్తము మహాసభ ప్రతిపాదించిన వివిధ నిర్మాణాత్మకమైన సూచనలను అమలుజరపడము అత్యంత అవసరము. ఈ సందర్భములో అఖిలభారత కాంగ్రెసు సంఘం వారు విద్యయొక్క ప్రముఖపాత్రను గుర్తించి వున్నారు. జాతీయావసరములకు అనుగుణముగా విద్య స్వరూపమును విధానమును సంస్కరించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలి.

మన జాతీయ జీవనములో భాషా సమస్య ఇటీవల ఉద్రేకాన్ని రెచ్చగొట్టే విధముగా పరిణమించింది. భాషా సమస్యల ఫలితముగా పుట్టిన మైన ప్రతికూల తను తొలగించుటకు మహాసభలో జరిగిన సవిధి నిర్ణయాలు అనగా అల్పసంఖ్యాక భాషావర్గాలకు రక్షణలు విద్యారంగములో త్రిభాషా పథకము, కేంద్రస్థాయిలో పరిపాలనకు హిందీతో పాటు ఇంగ్లీషు అవసరమున్నంతకాలం సమాభాగముగా వుండాలనే వానికి ఈ సంఘం వారు హర్షిస్తున్నారు. జాతీయ సమైక్యతను ప్రోత్సహించే పెంపొందించుటకు గాను మహాసభలో పాల్గొన్న పార్టీలన్నీ రాజకీయపక్షాలు, పత్రికలు, విద్యార్థులు, జనసామాన్యములకు నడవడి నిబంధనలు వుండవలసిన అవసరమని అంగీకరించినందుకు, రాజకీయపక్షాలు అనుసరించవలసిన నడవడి నిబంధనలు తయారుగా చేసినందుకు ఈ సంఘమువారు సంతృప్తిని వెల్లడిస్తున్నారు. ఈ నిబంధనలను విస్తృతముచేసి సంస్కరించవలసిన అవశ్యకతకు వున్నప్పటికీ అది దేశములోని రాజకీయపక్షాల సహకారము వున్నప్పుడుగాని సాధ్యముగాదు. రాజకీయ పక్షాలన్నీ తమతమ రాజకీయ, తదితర కార్యకలాపాలలో నిబంధనావళిలో నిర్దేశించిన ప్రమాణాలను నిలబెట్టుటకు మనస్ఫూర్తిగా సహకరించగలరని అఖిల భారతీయ కాంగ్రెసు సంఘంవారు ఆశిస్తున్నారు. మన కార్యకలాపాలలో క్రమశిక్షణ అలవడి దేశములో ఐకమత్య సాధనాశక్తులు బలపడే నిమిత్తము పత్రికలు, విద్యార్థులు, ప్రజాసామాన్యమునకు నడవడి నిబంధనలను రూపొందించగలరని ఈ సంఘం వారు విశ్వసిస్తున్నారు.

"జాతీయ సమైక్యతను పెంపొందించుటలో ఆర్థికాభివృద్ధికి చాలా ప్రాధాన్యము వుంది. కొన్ని సందర్భాలలో సమాదరకరమైన ఆందోళనలకు దారితీస్తున్న ప్రాంతీయ అసమానతలను తొలగించాలన్నందుకు ఈ సంఘం వారు హర్షిస్తున్నారు.

ప్రపంచములో యుద్ధ మేఘాలు అలముకుంటున్న ఈ క్లిష్ట సమయంలో దేశములో ప్రతిపక్షాలు ఐక్యతారూపుదాలుస్తున్న ఈ తరుణములో మనలో ప్రతి ఒక్కరము మత, కుల, భాష, ప్రాంతీయ సంకుచిత భావాలకు అతీతంగా, అసహనాసహకారము, అభివృద్ధిపొందిన భారతదేశము శోభను కృషి చేయాలని అఖిలభారత కాంగ్రెసు ఇందు మూలముగా జాతికి విజ్ఞప్తిచేస్తున్నది."

మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ తీర్మానమును బలపరుస్తూ దేశములో జీవితమును చైతన్యవంతముచేసి, నవసమాజమును నిర్మించాలంటే నూతన భావాలను స్వీకరించుటకు మనము సంసిద్ధముగా వుండాలన్నారు. కాంగ్రెసువాదులు అధికారములోవున్నా, లేకపోయినా ప్రజలు రాజకీయముగా స్వాతంత్ర్యము పొందుటకేగాక, ఆర్థికాభివృద్ధి ప్రతిఫలమునుగూడా పొందుటకు కృషి చేయగలరని చెప్పారు.

ఈబాధ్యతను కాంగ్రెసు ఒక్కటే నిర్వహించగలదనీ, ఆ బాధ్యతను ప్రజలు కాంగ్రెసుకు అప్పగించగలరనుటలో సందేహములేదని శ్రీ కామరాజ్ అన్నారు.

అఖిలభారత కాంగ్రెసుసంఘము భోజనమునకు వాయిదాపడే సమయానికి ఎన్నికల ప్రణాళికపై చర్చ సాగుతోంది.

తూర్పు గోదావరిజిల్లాలో స్వతంత్రపార్టీ అభ్యర్థులు

కాకినాడ, అక్టోబరు 2: రాష్ట్ర స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, గొతు లచ్చన్న, తూర్పు గోదావరిజిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ ఎం. వి. శాస్త్రిలోకలిసి జిల్లా అంతటా పర్యటించి, జిల్లాలలో పోటీ పెట్టడానికి తగిన అభ్యర్థులు, పరిస్థితులు గురించి చర్చలు కొనసాగించారు. డాక్టర్ లక్ష్మీరాజు సుబ్బారావు, కస్తూరి సుబ్బారావు, ఏలేటి నారాయణమూర్తి, కొగ్గదర్శి ఏలేటి కేమగిరిరావు ప్రభృతులతో సంప్రతించారు. జిల్లాలో 18 శాసనసభ నియోజకవర్గాలకు, కాకినాడ పార్లమెంటు సీటుకు స్వతంత్రపార్టీ పోటీచేస్తుందని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఐక్యరాజ్య సమితిపట్ల సోవియెట్ వైఖరిలో 1960 లో పెద్దమార్పు వచ్చింది. క్రిందటి సెప్టెంబరు నెలలో ప్రధాని కృష్చేవ్ సర్వ ప్రతినిధి సభలో ప్రధాన కార్యదర్శి మీద చేసిన తీవ్ర విమర్శలో ఈ మార్పు ప్రారంభమైంది. అప్పటినుంచి ప్రతి అంతర్జాతీయ సమావేశంలోనూ ఇది కొట్టవచ్చినట్టు కనపడుతున్నది.

సమితి కార్యాలయ వ్యవస్థను ఛిద్రం చేస్తున్నట్టు ఒకే ముఖ్య కార్యదర్శి క్రింద కాకుండా ముగ్గురు కార్యదర్శుల పాలనలో ఉండే వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆనాటినుంచి సోవియెట్ యూనియన్ పదే పదే చెబుతున్నది. ఇది పోయిన్నెల్లు అంటే గిట్టక చెబుతున్న మాట మాత్రమే కాదు కొన్నివారికి విషయం అది కాదని అసలు అంతర్జాతీయ వ్యవహారాలలోనే ఈ వైఖరి మారిందని ఈ సంవత్సరంలో జరిగిన అనేక సంఘటనలు ఛిద్రానికి రుజువుపరిచి ఉండాలి.

ఛిద్రానికి సమితి కార్యాలయం స్థానే కమ్యూనిస్టు "తటస్థ" "పాశ్చాత్యనైనికూటాల" రాజ్యవర్గాల ప్రతినిధులు ముగ్గురు కార్యదర్శులుగా ఉండే కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆనాడు కృష్చేవ్ కోరాడు. అప్పటినుంచి రష్యన్ నాయకులు అదను కనిపించినప్పుడల్లా ఈ ప్రతిపాదనను చేస్తూ వస్తున్నారు. అంతేకాదు, ప్రతి అంతర్జాతీయ వ్యవహార నిర్వహణ సంస్థను ఈ ప్రాతిపదికపైన ఏర్పాటు చేయాలని సోవియెట్ రష్యా పట్టుబడుతూ వస్తున్నది. జెనీవాలో అణ్వాయుధ పరీక్షల నిషేధం గురించి జరుగుతున్న సమావేశంలోను, లావోస్ విషయమై జరుగుతున్న 14 రాజ్యాల సమావేశంలోనూ ఇటువంటి ప్రతిపాదనలనే సోవియెట్ ప్రతినిధులు తీసుకువచ్చారు. ఇంకా యునెస్కో, ప్రపంచ అణుశక్తి సంస్థ, ఆర్థిక, సాంఘిక సంఘం వంటి రాజకీయేతర సంస్థల విషయంలో సైతం వారు త్రిమూర్తి సిద్ధాంతం ప్రతిపాదించారు.

ఈ సూత్రాలన్నీ ఈ సంస్థలన్నీ పునర్నిర్మాణం జరిగితే సమితిని ఒక విశ్వ సంస్థగా పరిరక్షించే దృష్టి లోపించి మూడు వర్గాల ప్రతినిధులు ఆయా వర్గాల ప్రయోజనాల దృష్ట్యా ఆలోచించే ప్రమాదం ఉంటుంది.

ఈ ప్రతిపాదనను బట్టి సోవియెట్ యూనియన్ సమితిని చూచి భయపడుతున్న దనిపిస్తున్నది. ఈనాడు సమితి ఒక బలమైన సంస్థగా రూపొందిన మాట నిజం. ప్రపంచశాంతిపరిరక్షణనమ్ముకోతగినలక్ష్యం. అది ప్రపంచ ప్రజల నైతిక బలాన్ని తనలో రాశీభూతం చేసుకొన్నది. కొత్త దేశాలు అనేకం ఈ సంస్థలో చేరటంతో దాని బలం మరీ పెరిగింది. ఈ రూపంలో సమితిని చూచి సోవియెట్ యూనియన్ భయపడుతున్న దనుకోవచ్చును. అందువల్లనే ఈ త్రిమూర్తి ప్రతిపాదన తీసుకువచ్చింది. ఈ ప్రతిపాదనలో మరొక అంశం ఈ ముగ్గురు ప్రతినిధులకు వీటో అధికారం ఇవ్వటం. ఇది మరీ ముఖ్యమైనది. ఇది జరిగితే ప్రతి అంతర్జాతీయ సంస్థ వీటో అధికారపు నీడకో మసవలసి వస్తుంది. అంటే ముగ్గురిలో ఏ ఒక్కరికి వ్యతిరేకపోయినా అసలు ఇక ఏ పని జరుగకపోవటమే.

ఈ కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించటంలో సోవియెట్ యూనియన్ ఇంతవరకూ ప్రపంచంలో సంప్రదాయంగా ఉన్న అంతర్జాతీయ సివిల్ ఉద్యోగుల నిష్పక్షికతను శంకిస్తున్నది. శంకించటమే కాదు. ఈ ప్రపంచంలో తటస్థులంటూ ఎవరూ నిస్సు ఉద్యమాన్ని అన్నిటికంటే ముఖ్య పనిగా ప్రచారం చేస్తున్నది.

వర్గ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వాటికి ప్రతినిధ్యం వహిస్తుండే ముగ్గురు ముగ్గురు కార్యదర్శులు సమితి వ్యవహారాలను నిర్వహించటం అంటే అందులోనే ముగ్గురూ వీటో అధికారాన్ని చేతులో పెట్టుకుని కూర్చొనటమంటే ఇక ఏపని ముందుకు సాగదని నమ్మకంగా అనుకోవచ్చు. వర్గవైషమ్యాలతో అంతర్జాతీయ సంస్థలు నిర్వీర్యమై నిరుపయోగమైపోతాయి. ఈ వ్యవహారాల పట్ల మిగత ప్రపంచ ప్రజల అభిప్రాయం ఎట్లా ఉన్నప్పటికీ ఈ ముగ్గురి ఇష్టానిష్టాలను బట్టి స్తంభించిపోతుంటాయి. చివరకి వాటి అంతర్జాతీయ దృక్పథమే నశిస్తుంది. సర్వజనాటతత్వం, సహకారదృష్టి నశిస్తుంది.

ఇక ఈ త్రిమూర్తి సిద్ధాంతం ఎంతవరకు నబజ్జైనదనే విషయం పరిశీలిస్తే కొన్ని రాజ్యాలకు దీనివల్ల తమకు మించిన ప్రతినిధ్యం, కొన్నిటికి చాల తక్కువ ప్రతినిధ్యం లభించే ప్రమాదం ఉన్నది. ఈనాడు ప్రపంచంలో రెండే పెద్ద సైనిక కూటాలు ఉన్నవి. ఒకటి నేటో, మరొకటి వార్సా కూటమి. అయితే యిక్కడ ఒక సంగతి పేర్కొనాలి. వార్సా కూటమి రాజ్యాలు మంచికీ, చెడుకీ అన్నిటికీ కూడా ఒకే మాట ఒకే వోటుగా వ్యవహరిస్తుంటవి. కాగా నేటో కూటమి రాజ్యాలు అనేక సందర్భాలలో ఒకరికి భిన్నంగా మరొకరు సమితిలో వోటు చేయటం జరుగుతున్నది. ఇది ఇట్లా ఉండగా ఈ సైనిక కూటమికి చెందని రాజ్యాలు చాల ఎక్కువ సంఖ్యలో సమితిలో ఉన్నవి. ఇవి ఆయా సమస్యల మంచి చెడుగులను బట్టి వీటికి ఉచితమని తోచిన రీతిగా అది వోటుచేస్తూ ఉండటం పరిపాటి. ఈ వ్యవస్థత్రయ దృక్పథమే సమితికి విజయమైన బలాన్నిచ్చేది.

ఇక ప్రాతినిధ్యం చూస్తే తటస్థ రాజ్యాలన్నీ ఒక కూటమి కాదు. అవి కాక ఇంతపెద్ద సంఖ్యలో ఛిన్న తటస్థరాజ్యాలన్నిటికీ కలిపి ఒక ప్రతినిధి కేవలం తొమ్మిది రాజ్యాలు మాత్రమే ఉన్న సోవియెట్ కూటమికి ఒక ప్రతినిధి ఉండాలగటంలో సమాన్యత సబబు కనపడదు. ఇందువల్ల కమ్యూనిస్టు కూటమికి వారికి సంచిన అధిక ప్రాతినిధ్యం లభిస్తుంది. ఈ సందర్భంలో ఇక్కడ మరికొన్ని కుతూహలకరమైన అంశాలు పేర్కొనవచ్చును. సమితి నిర్వహణలో మూడోవంతు ప్రాతినిధ్యాన్ని కోరుతున్న కమ్యూనిస్టు కూటమి దాని మనుగడకు చేసిన దోహదం ఎంతో కూడా లెక్కచేయటం అవసరం. సమితి రాజ్యాల సంఖ్య 100 లో కమ్యూనిస్టు రాజ్యాల సంఖ్య తొమ్మిది. ఈ కూటమి దేశాలు ఇతర దేశాలలో నేమి, వాటిమధ్య అవి పేరుకొన్న వాటితో కల్బుకున్నా కూడా వాటి అంతర్జాతీయ వ్యాపారం మొత్తం ప్రపంచ వ్యాపారంలో పదోవంతు మాత్రమే. ఉత్పత్తుల విషయం తీసుకొంటే ప్రపంచ ఉత్పత్తులలో కమ్యూనిస్టు కూటమి ఉత్పత్తి లయిదోవంతు మాత్రమే. సమితి నిర్వహించే ఆర్థిక, సాంకేతిక సహాయ కార్యక్రమానికి సోవియెట్ విరాళం ఈనాటివరకు రెండున్నర శాతం (2.5) మాత్రమే. కనుక వీవిధంగా చూచిన మొత్తం ప్రపంచానికి ముగ్గురు ప్రతినిధులూ, అందులో ఒకరు తొమ్మిది కమ్యూనిస్టు దేశాలకూ ఉండటం సబబు కాదు. సమర్థనీయం కాదు. కనుక ఈ 'త్రిమూర్తి' సిద్ధాంతం ఆచరణరీత్యానే కాకుండా, సమానత దృష్ట్యా కూడా మితగా ప్రపంచానికి అంగీకారయోగ్యం కాజాలదు.

ఈ సూత్రాన్ని అవలంబించి సమితి నిర్వీర్యమైపోతే ముఖ్యంగా దెబ్బతినేది చిన్న దేశాలే నన్న సంగతి అర్థం చేసుకొనవూనికి గతంలో అనేక సందర్భాలు ఉపయోగపడతాయి. ఈ దేశాల శాంతిని కాపాడటంలోనే గాకుండా, వాటి ఆర్థిక, సాంఘిక, ఆరోగ్య, విద్య వగైరా రంగాలలో అభివృద్ధికి సమితి సంస్థల ద్వారా ఈనాడు గణనీయమైన తోడ్పాటు లభిస్తున్నది. కనుక ముఖ్యంగా నష్టం పొందేది వర్ధమాన దేశాలు.

మాస్కోలో 1960 లో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సమావేశ నిర్ణయాలు ఈ కొత్త సోవియెట్ వైఖరికి మూలకారణం అనవచ్చును. 1961 జనవరిలో ఆరో లేదీన ప్రధాని కృష్చేవ్ ఆ సమావేశ నిర్ణయాలను గురించి అస్పష్టమాటలు ఈ వాదాన్ని బలపరుస్తున్నాయి. ఈ సందర్భంలో సమితి వస్తావన ఒకేచోట తెచ్చాడు. అది కూడా స్టాలిన్ విషమ స్థితిని సరిదిద్దటంలో యేట్ యూనియన్ అతిక్రమించిన్నట్టు అనే విధంగా జరుగకపోవటమే.

ఈ కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించటంలో సోవియెట్ యూనియన్ ఇంతవరకూ ప్రపంచంలో సంప్రదాయంగా ఉన్న అంతర్జాతీయ సివిల్ ఉద్యోగుల నిష్పక్షికతను శంకిస్తున్నది. శంకించటమే కాదు. దేశాల ఐక్యతను, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని అన్నిటికంటే ముఖ్య పనిగా ప్రచారం చేస్తున్నది.

సమితి కార్యవ్యవస్థ: త్రిమూర్తి సిద్ధాంతం

[ఒక విలేఖరి]

లన్నీ ఒక కూటమి కాదు. అది కాక ఇంతపెద్ద సంఖ్యలో ఛిన్న తటస్థరాజ్యాలన్నిటికీ కలిపి ఒక ప్రతినిధి కేవలం తొమ్మిది రాజ్యాలు మాత్రమే ఉన్న సోవియెట్ కూటమికి ఒక ప్రతినిధి ఉండాలగటంలో సమాన్యత సబబు కనపడదు. ఇందువల్ల కమ్యూనిస్టు కూటమికి వారికి సంచిన అధిక ప్రాతినిధ్యం లభిస్తుంది. ఈ సందర్భంలో ఇక్కడ మరికొన్ని కుతూహలకరమైన అంశాలు పేర్కొనవచ్చును. సమితి నిర్వహణలో మూడోవంతు ప్రాతినిధ్యాన్ని కోరుతున్న కమ్యూనిస్టు కూటమి దాని మనుగడకు చేసిన దోహదం ఎంతో కూడా లెక్కచేయటం అవసరం. సమితి రాజ్యాల సంఖ్య 100 లో కమ్యూనిస్టు రాజ్యాల సంఖ్య తొమ్మిది. ఈ కూటమి దేశాలు ఇతర దేశాలలో నేమి, వాటిమధ్య అవి పేరుకొన్న వాటితో కల్బుకున్నా కూడా వాటి అంతర్జాతీయ వ్యాపారం మొత్తం ప్రపంచ వ్యాపారంలో పదోవంతు మాత్రమే. ఉత్పత్తుల విషయం తీసుకొంటే ప్రపంచ ఉత్పత్తులలో కమ్యూనిస్టు కూటమి ఉత్పత్తి లయిదోవంతు మాత్రమే. సమితి నిర్వహించే ఆర్థిక, సాంకేతిక సహాయ కార్యక్రమానికి సోవియెట్ విరాళం ఈనాటివరకు రెండున్నర శాతం (2.5) మాత్రమే. కనుక వీవిధంగా చూచిన మొత్తం ప్రపంచానికి ముగ్గురు ప్రతినిధులూ, అందులో ఒకరు తొమ్మిది కమ్యూనిస్టు దేశాలకూ ఉండటం సబబు కాదు. సమర్థనీయం కాదు. కనుక ఈ 'త్రిమూర్తి' సిద్ధాంతం ఆచరణరీత్యానే కాకుండా, సమానత దృష్ట్యా కూడా మితగా ప్రపంచానికి అంగీకారయోగ్యం కాజాలదు.

ఈ సూత్రాన్ని అవలంబించి సమితి నిర్వీర్యమైపోతే ముఖ్యంగా దెబ్బతినేది చిన్న దేశాలే నన్న సంగతి అర్థం చేసుకొనవూనికి గతంలో అనేక సందర్భాలు ఉపయోగపడతాయి. ఈ దేశాల శాంతిని కాపాడటంలోనే గాకుండా, వాటి ఆర్థిక, సాంఘిక, ఆరోగ్య, విద్య వగైరా రంగాలలో అభివృద్ధికి సమితి సంస్థల ద్వారా ఈనాడు గణనీయమైన తోడ్పాటు లభిస్తున్నది. కనుక ముఖ్యంగా నష్టం పొందేది వర్ధమాన దేశాలు.

మాస్కోలో 1960 లో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సమావేశ నిర్ణయాలు ఈ కొత్త సోవియెట్ వైఖరికి మూలకారణం అనవచ్చును. 1961 జనవరిలో ఆరో లేదీన ప్రధాని కృష్చేవ్ ఆ సమావేశ నిర్ణయాలను గురించి అస్పష్టమాటలు ఈ వాదాన్ని బలపరుస్తున్నాయి. ఈ సందర్భంలో సమితి వస్తావన ఒకేచోట తెచ్చాడు. అది కూడా స్టాలిన్ విషమ స్థితిని సరిదిద్దటంలో యేట్ యూనియన్ అతిక్రమించిన్నట్టు అనే విధంగా జరుగకపోవటమే.

ఈ కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించటంలో సోవియెట్ యూనియన్ ఇంతవరకూ ప్రపంచంలో సంప్రదాయంగా ఉన్న అంతర్జాతీయ సివిల్ ఉద్యోగుల నిష్పక్షికతను శంకిస్తున్నది. శంకించటమే కాదు. దేశాల ఐక్యతను, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని అన్నిటికంటే ముఖ్య పనిగా

ఆసియాదేశాల ఆర్థికాభివృద్ధికి దీర్ఘకాలిక సహాయ మవసరం

వాణిజ్యంలో సన్నిహిత ప్రాంతీయ సహకారానికి 'ఎకేఫే' ప్రణాళికారచయితల మహాసభ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 3: ఆసియా, దూర ప్రాచ్యదేశాల సత్వర ఆర్థికాభివృద్ధికి పాశ్చాత్య దేశాలనుండి అంతర్జాతీయ సంస్థలనుండి స్థూల కాలిక ఆర్థిక సహాయం వాటాలకు అవసరం. అని 'ఎకేఫే' ప్రణాళికా రచయితల మహాసభ నేడు నల్లడించింది.

ఈ మహాసభను 'ఎకేఫే' (ఆసియా దూర ప్రాచ్యదేశాల ఆర్థిక సంఘం) ఏర్పాటుచేసింది. 24 సభ్యదేశాలనుండి 140 మంది ప్రతినిధులు పాల్గొన్న యీ మహాసభ నేటితో ఉదయం ముగిసింది.

ఆర్థికాభివృద్ధి ప్రణాళికలలో ఎక్కువగా ప్రాంతీయ సమన్వయాన్ని సాధించేందుకు తీసుకోవలసిన చర్యలనూర్చి పరిశీలించవలసిందిగా మహాసభ 'ఎకేఫే' దేశాలను నివేదికలో కోరింది.

9 దేశాల ప్రతినిధులలో ఏర్పాటైన సంఘం శ్రీ తిలోక్ సింగ్ (భారత్) తయారుచేసిన పై నివేదికలోని వివరాలివి:

'ఎకేఫే' సచివాలయం వచ్చే 10, 15 ఏళ్ళు ఆసియా దూరప్రాచ్యంలోని ప్రతిదేశంలోనూ ఆర్థికాభివృద్ధి పథకాలను రచించే భాగ్యతను నిర్వహించాలి. జాతీయాభివృద్ధి పథకాలను పరిశీలించాలి. ఆసియా దూరప్రాచ్య ప్రాంతమంతటియొక్క ఆర్థికాభివృద్ధి అవస్థితిని దృష్టికి తేవాలి.

ముఖ్యంగా వ్యవసాయం, పరిశ్రమలలో ప్రణాళికా రచనా నిపుణులైన వారు కూడా ప్రతిపాదిత 'ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి సలహాసంఘం'లో వుండాలి. తక్కువ ఖర్చుతో ఫర్నీచర్ తయారు చేయించేపద్ధతిని విదేశీ బుణాలు లభ్యమవాలి.

ఇప్పుడిప్పుడే అభివృద్ధి పొందుతున్న దేశాల విషయంలో అభివృద్ధిపొందిన దేశాలు వాణిజ్యవిధానాలను సవరించి, అభివృద్ధి పొందుతున్న దేశాలు విదేశీ ద్రవ్యాన్ని సముపార్జించు కునేందుకు తోడ్పడాలి.

'ఎకేఫే' ప్రాంతదేశాలలో ఉత్పత్తి అయ్యే వస్తువులకు సమీపమైన అవసరవిదేశీ మార్కెట్లు, మంచి ధరలను ప్రాంతీయమైన కొన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది.

పారిశ్రామికాభివృద్ధి విషయంలో ఆసియా దూరప్రాచ్య దేశాల మధ్య ఇతోధిక సహకారానికి అవకాశముంది.

ప్రత్యేక సమస్యలను, ఆర్థిక సాంకేతికాభివృద్ధి విషయంలోను సమష్టి పరిశోధనలు జరిపేందుకు 'ఎకేఫే' సచివాలయ తోడ్పడుతుంది."

భూమిశిస్తు గ్రామ ఉద్యోగి వ్యవస్థ రద్దు

భారత కాంగ్రెసులో వి. బి. రాజు సూచన

ఎన్నికల ప్రణాళికపై చర్చ

మధుర, అక్టోబరు 4: భూమిశిస్తును, గ్రామోద్యోగి వ్యవస్థను రద్దుచేయాలని ఎన్నికప్రణాళిక తీర్మానముపై మాట్లాడుతూ శ్రీ వి. వి. రాజు నేడు అఖిల భారత కాంగ్రెసు సమావేశములో సూచించారు. శ్రీ యం. ఆర్. అప్పారావు దేశములో పప్పులు, పంటల భీమాను ప్రారంభించాలని కోరారు.

శ్రీ కె. హనుమంతయ్య (మైసూరు) మాట్లాడుతూ గోవా విమోచనకు అవసరమైతే యుద్ధానికి సంసిద్ధముగా వున్నామని పై విషయాన్ని స్పష్టము చేయాలని చెప్పారు.

శ్రీ కృష్ణకుమార్ ఛటర్జీ (పశ్చిమ బెంగాల్) వెంటనే దేశవ్యాప్తముగా సమ్మెనిషేధము అమలు జరపాలని కోరారు.

ఎన్నికలప్రణాళిలో పాధించినది, సాధించి దలచుకున్నది చాలా స్పష్టముగా వున్నదనీ, గడచిన కొలది సంవత్సరాలలో పారిశ్రామిక, వ్యవసాయక, విద్యారంగాలలో విప్లవము తీసుకొని రానున్న కార్యక్రమాలను మరికొంత వివరముగా ఇచ్చివుంటే బాగుండేదని శ్రీ ఎస్. యస్. మిశ్రా అన్నారు.

శ్రీ యం. వి. కృష్ణప్ప (మైసూరు) కేవలం త్రిగుణాన్నాల వుత్పత్తిపై ఆధారపడకుండా మిశ్రమవ్యవసాయం ప్రచారము చేయాలన్నారు.

శ్రీ అలగురాయ్ శాస్త్రి (ఉత్తర ప్రదేశ్) అడవుల సంరక్షణ అవసరమన్నారు.

శ్రీ అనీ బీర్ సింగ్ (పంజాబ్) మాట్లాడుతూ భూపరిమితి గరిష్టపరిమితి నిర్ణయించిన పద్ధతిలో పట్టణ ఆదాయాలకు కూడా పరిమితి ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రణాళికా రచనలో మురికివాడల నిర్మూలనకు, పట్టణాలలో గృహనిర్మాణమునకు తగు ప్రాధాన్యము ఇవ్వాలని శ్రీశైలేష్ కుమార్ ముఖర్జీ (పశ్చిమ బెంగాల్) చెప్పారు.

కుష్ఠురోగుల పునరావాస కేంద్రం

మాలాలీదగ్గర ఏర్పాటు చేయాలని నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 4:— మాలాలీదగ్గర మహాత్మా బీ బాగ్ లోని కుష్ఠురోగుల గృహంలో పడకల సంఖ్యను 1.0 నుండి 200 వరకు హెచ్చించి కుష్ఠురోగులకు పునరావాస కేంద్రమును ఏర్పాటుచేయాలని ప్రభుత్వము నిశ్చయించింది.

వసతిని, సౌకర్యాలను పెంచితేప్ప ఎక్కువమంది రోగులను తీసుకొనుటకు అవకాశములేదని కుష్ఠురోగుల గృహమును నిర్వహిస్తున్న పురపాలక సంఘం అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతము ఈ గృహము అద్దెభవనములో వుంటున్నది.

హీథరోల్డ్ ఆస్తి యాత్రాసంస్థకు దత్తం

న్యూయార్క్ హార్బర్, అక్టోబరు 3: విమాన ప్రమాదంలో మృతినొందిన ఐక్యరాజ్య సమితి ముఖ్య కార్యదర్శి శ్రీ డాగ్ హామర్షోల్డ్ దక్షిణ స్వీడన్‌లోని తమ ఎస్టేటును స్వీడన్ పిల్లాసయాత్రికుల సంఘానికి, గ్రంథాలు రాయల్ స్వీడన్ గ్రంథాలయానికి కొందాలని విల్లు వ్రాసారు.

ఎస్టేటు వ్యవహారం ముగిసేగాని విల్లులోని వివరాలను ప్రకటించమని వారి కార్యనిర్వాహకుడు తెల్పారు. ఈపనికి పెక్కుమాసాలు పట్టవచ్చు.

కీ. శే. హామర్షోల్డ్, లాడెరప్ (దక్షిణ స్వీడన్) లోని తమ గృహాన్ని స్వీడన్ అకాడమీ ఏటా వేసవి కాలంలో రెండుమాసాలు విశ్రాంతి భవనంగా వుపయోగించుకోవటానికి యివ్వాలని తమ విల్లులో వ్రాశారు. అదేకాక ఐక్యరాజ్యసమితి సమావేశాలకు తత్సంబంధ కార్యాలయాలకూడా ఈగృహాన్ని వినియోగించాలని వారు తెల్పారు. స్వీడిష్ అకాడమీ 18 మంది సభ్యుల సాహిత్యసంఘం. దీనికి కీ. శే. హామర్షోల్డ్ 1954 లోఎన్నికయ్యారు.

హైదరాబాద్‌కు యువజననాయకుల రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 4:— ప్రపంచ యువజన అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీ రవీందర్ వర్మ, భారతజాతీయ యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బిజయమోహన్ అక్టోబరు 14 వ తేదీన ఇక్కడికి వస్తున్నారు. వీరు నగరంలోని రెండుమూడు కళాశాలలోను, గాంధీ భవన్‌లో జరిగే విద్యార్థులు, యువజన ప్రతినిధుల సమావేశములోను ఉపన్యసిస్తారు.

సోషలిస్టు పద్ధతి సమాజం

వట్టి నినాదంతో తృప్తిపడవద్దని కాంగ్రెస్ కార్యకర్తలకు శ్రీయు. ఎన్. ఢేబర్ హెచ్చరిక

కాంగ్రెస్ సంఘంలో ఎన్నికల ప్రణాళిక ముసాయిదా ప్రతిపాదన

మధుర, అక్టోబరు 4:

"వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ కార్యకర్తలు కేవలం "సోషలిస్టు పద్ధతి సమాజం" అనే నినాదాన్ని వల్లించడంతో తమపని తీరిందనుకోక, నవభారతంలో మనం సృష్టించదలచిన కొత్త జీవితవ్యవస్థ ఎటువంటిదో దాని అర్థం ప్రజలకు విశదంచేయాలి' అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ యు. ఎన్. ఢేబర్ ఇవాళ ఉదయం అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో ఎన్నికల ప్రణాళిక ముసాయిదా చర్చకు ప్రతిపాదిస్తూ చెప్పారు.

దేశమును ఎదుర్కొంటున్న సమస్యలకు జాతి, వర్గదృక్పథము అనుసరణీయంకాదు. అందువలన సమస్యలు పరిష్కారమగావు. సమైక్యతా మార్గమును అనుసరిస్తే పదేళ్లలో ఈదేశము శాంతియుతముగా స్వాతంత్ర్యమును సంపాదించుకొనుటయేగాక శాంతియుతముగా న్యాయాధారమైన సాంఘిక వ్యవస్థను ఏర్పరచుకోగలిగిందని కూడా రుజువు చేసుకోవచ్చును.

ఎన్నికలు- ప్రజాస్వామ్యమును బలపరచి, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా సమస్యలను పరిష్కరించు కొనుటకు కేవలం ఒక సాధనము మాత్రమే. స్వాధీనము కులమత వర్గములమధ్య ప్రజాస్వామ్యం పనిచేయదు. తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఉద్దేశించిన ఆర్థికాభివృద్ధిని సాధించాలంటే పదిసంవత్సరాల పాటు వట్టి దాచుకోకుండా కలిసిమెలిసి పనిచేయవలసి వుంటుంది. ప్రజలదగ్గరకు వెళ్ళి ఓట్లు ఇవ్వమని అడగటయేగాక వారికి ఈసందర్భమున వారి బాధ్యతలు ఏమిటో గూడా విశదముచేయాలి"

ఎన్నికల ప్రణాళికలోని ప్రధానాంశములను వివరిస్తూ అందులో కొత్తదనమీ లేకపోయినా దేశము సాధించవలసిన పనులేమిటో అందులో ఉదహరించబడినవని శ్రీ ఢేబర్ అన్నారు.

"అభివృద్ధి కార్యక్రమం అంతకు సాంఘిక స్వరూపము కల్పించాలి. సామ్యవాద సరళి సమాజస్థాపన సమస్యవాదము గాకుండా వుండాలంటే కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో సూచించిన పద్ధతిలో కష్టపడి పని చేయాలి.

తృతీయ ప్రణాళికను అమలు జరుపుచున్నప్పుడు ఎన్నికల ప్రణాళికలో పేర్కొనవలసినవి కేవలం ఎదోవిధంగా అధికారాన్ని దక్కించుకోగల సాధనంగా భావించరాదని శ్రీ ఢేబర్ స్పష్టం చేశారు. ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న పార్టీ అధికారాన్ని కైవసం చేసుకోవటం ప్రజాస్వామిక ఎన్నికలలో సామాన్యవిషయమే అయినప్పటికీ దేశవునర్నిర్మాణంలో తాము స్వయంగా నిర్వహించవలసిన భూమికను గురించి సామాన్య ప్రజానీకానికి బోధపరచే ఒక విధానాన్ని రూపొందించటం ప్రధానమని ఆయన హెచ్చరించారు.

"ఈ సందేశాన్ని ప్రజలకు అందించవలసిన పెద్ద బాధ్యత ఒకటి కాంగ్రెస్ వారిమీద ఉంది. అది వారికి అప్పగించబడిన నైతికబాధ్యత. ప్రజలు చాలా నిరక్షర దరిద్రులు, నిరాశ్రయులు, కొంటెతనం ప్రణాళిక లక్ష్యమేమిటో అందులోని వాగ్దానాలను సఫలంచేయటానికి కాంగ్రెస్ ఏమిచేయాలన్నదో వారికి చెప్పవలసి ఉంది" అని శ్రీ ఢేబర్ చెప్పారు.

కామరాజ్ ప్రసంగం

ఈ తీర్మానాన్ని బలపరుస్తూ మద్రాసుముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజు యీవిధంగా చెప్పారు:

"కాంగ్రెసులో విశ్వాసంవుంచి ఆ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొనిరావలసినదిగా చేసే విజ్ఞప్తి యిది ఎంతమాత్రం కాదు. గాంధీజీ నాయకత్వంలో మనకు స్వాతంత్ర్యం లభించింది. దేశంలోని "నిస్సహాయులైన బీద ప్రజానీకానికి" ప్రధాన అవసరాలను కల్పించే బాధ్యతను కాంగ్రెస్ వారు స్వీకరించటం సహజ సిద్ధమైన విషయం.

"అందరికీ పని, గృహవసతి, విద్యా సౌకర్యాలు కల్పించవలసిన విధి కాంగ్రెసువారి మీద ఉంది. దేశంలోని కోట్లకొలది ప్రజలకు అనుభవైక వేద్యంకాని దేశాభ్యున్నతి నిష్ప్రయోజనం. "కేవలం రాజకీయ స్వాతంత్ర్యాన్ని" మాత్రమే సాధించటం బాబూజీ ఆశయం కాదు. జనసామాన్యం యొక్క ఆర్థికోన్నతికి తగు ఏర్పాట్లు చేయవలసిన తన బాధ్యత నుంచి కాంగ్రెసు ఎన్నటికి తప్పించుకోలేదు. ఒకసారి ప్రజలు యీ విషయాన్ని విశ్వసిస్తే, తమ శేషపు కోపం వారు మళ్లీ కాంగ్రెసుకే వోటు చేసి అధికారంలోకి రప్పిస్తారు.

అయితే కాంగ్రెసు ప్రజలయొక్క విశ్వాసాన్ని చూరగొనకపోతే కాంగ్రెసువారు అందోళన చెందరు. వారు అధికారంలోఉన్నా లేకపోయినా తమ బాధ్యతను నిర్వర్తిస్తూనే ఉంటారు. గాంధీజీ ఆశయాలను సఫలం చేయవలసిన ఆ బాధ్యతను వారు పూర్తి చేయాలి. తమలక్ష్యసాధనకు తోడ్పడగల మూడవ ప్రణాళికను నిర్వహించే బాధ్యత కాంగ్రెస్‌కే అప్పగించబడుతుందని నేను విశ్వసిస్తున్నాను.

"దేశం యొక్క పునరుజ్జీవనానికి నూతన భావాలను గ్రహించాలి. అలాంటి కొత్త కొత్త భావనలవల్ల నేనూతన సమాజ నిర్మాణం సాధ్యం అవుతుంది. మూడవ ప్రణాళిక ద్వారా అలాంటి నూతన సమాజాన్ని నిర్మించాలనే కాంగ్రెసు తలపెట్టింది. ప్రజలు దానికి ఆమోదిస్తారనే ఆశిస్తున్నాను."

సిరియాలో జరిగేది హర్షప్రదర్శనలట

కైరో ప్రచారంఖండిస్తూ సిరియా మంత్రి ప్రకటన

డెమాస్కస్, అక్టోబర్ 3: సిరియా నూతన ప్రభుత్వానికి వ్యతిరేకంగా అలెప్పో, తిదిరిన సిరియన్ నగరాలలో ఇంకా ప్రదర్శనలు జరుగుతున్నాయని కైరో రేడియో ప్రసారం చేస్తున్నవారలను సిరియా నూతన దేశీయాంగ మంత్రి అబ్ దాన్ క్వాట్లీ నేడు ఖండించారు.

పైనికి తిరుగుబాటు తరువాత సిరియాలోని అన్ని నగరాలలోనూ ఆనందసూచకమైన ప్రదర్శనలు జరిగాయని ఆయన అన్నారు.

సిరియా నూతనప్రభుత్వపు ప్రధాని శ్రీ నుస్సూమాన్ కుబ్బారీ నేడు విలేఖరులతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం తాత్కాలిక ప్రభుత్వం అనీ, సిరియాలో రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వాన్ని పునఃప్రతిష్ఠించటమే తమ ప్రభుత్వపు లక్ష్యమనీ అన్నారు.

రాజకీయపక్షాలపై గల ఆంక్షలను తొలగించేవిషయం మంత్రిమండలి ఆలోచనలో ఉన్నదని ఆయన అన్నారు.

సిరియా రాజధాని డమాస్కస్ నేడు విలేఖరులతో మాట్లాడుతూ తమిళనాడులో కొందరు ప్రత్యేక ద్రవిడనాడు కావాలంటున్నారనీ, 45 వేల చదరపుమైళ్లు వున్న తమిళనాడు రక్షణదృష్ట్యా నిలబడదని, ఆర్థికదృష్ట్యా స్వయం సమృద్ధము గాజాలదని చెప్పారు.

ప్రత్యేకముగా ద్రవిడనాడును కోరేవీరు ద్రవిడవాడు ప్రసక్తి ఎత్తని ఆంధ్ర, కేరళ, కర్నాటక రాష్ట్రాల తరఫున వీరు వకాల్తా పుచ్చుకొని ఎందుకు మాట్లాడుతున్నారో అర్థము గాకుండావుందని శ్రీ రెడ్డి అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, కేంద్ర మంత్రులు, రాష్ట్రమంత్రులు, తదితర కాంగ్రెసు నాయకులు స్వచ్ఛమైన తెల్లటి ఖద్దరుదుస్తులు ధరించి సేవాదళము స్వచ్ఛందసేవకులు 'యుం డా ఊంధారహే' గీతాలాపన చేస్తూ వుండగా కాంగ్రెసు అధ్యక్షుడు ఆవిష్కరించిన పతాకమునకు అభివందనము చేశారు.

"ఈ పతాక ధ్యాయన రాజకీయ స్వాతంత్ర్యమునకు మహా పోరాటము జరిపి విజయము సాధించామనీ అయితే ఆర్థికపోరాటములో విజయము పొందటము సులభసాధ్యము గాదనే సంగతిని కాంగ్రెసు కార్యకర్తలు గుర్తించాలని" కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు. ఆర్థిక అభివృద్ధిసాధనకు దీక్షతో ఐకమత్యముతో చాలా అవసరం అని కూడ చెప్పారు.

భారతీయ ప్రాచీన ఔన్నత్యమును గూర్చి ప్రస్తావించి ప్రజలు ఐకమత్యముతో, దీక్షతో పనిచేసి మరల పూర్వ పుటౌన్నత్యాన్ని సాధించడము అసాధ్యము ఏమీగాదనీ, ప్రజలు కృతనిశ్చయులతో కృషి చేసినందునే రష్యా, అమెరికాలు మహాభాగ్యవంతము గా వున్నాయనీ శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

బ్రిటన్‌లాంటి చిన్నదేశము భారత భారతిదేశాన్ని జయించినదంటే దానికి కారణము దేశములోని చిన్నచిన్న పాలకులమధ్య అంతఃకలహాలు విభేదాలే అనుటబాటులోనే ఉందా అని శ్రీ స్టీవెన్‌సన్‌కు చెప్పినట్లుకూడ తెలుస్తున్నది.

తమ ఋణగ్రస్తతను పత్రికలవారు పెద్దదిగాచేసి ప్రచురించారని శ్రీ మీనన్ శ్రీ స్టీవెన్‌సన్‌తో అన్నారు.

ప్రస్తుత ఏర్పాట్లప్రకారం శ్రీ మీనన్ శుక్రవారంనాడు హాస్పిటల్‌లో చేరి ఔషధమైతే మాదురోజులపాటు అక్కడ ఉండగలరని భారతవర్గాలు వెల్లడించాయి.

'విచ్ఛిన్నశక్తులనిర్మూలనకు కంకణం కట్టుకోవాలి'

కాంగ్రెస్ కార్యకర్తలకు సంజీవరెడ్డి ఉద్బోధ: మధురలోకాంగ్రెస్ పతాకోత్సవం

మధుర, అక్టోబర్ 4:

జాతిని సౌభాగ్యవంతము చేయుటలో ఐకమత్యముగా నిలబడి కృషిచేస్తామనీ, దేశములోని విచ్ఛిన్నశక్తులను ఎదుర్కొంటామని కంకణము కట్టుకోవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు నేడు కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ సంజీవరెడ్డి ఇవాళ ఉదయం టంకు మైదానములో కాంగ్రెసుపార్టీ పతాకమును ఎగురవేస్తూ తమిళనాడులో కొందరు ప్రత్యేక ద్రవిడనాడు కావాలంటున్నారనీ, 45 వేల చదరపుమైళ్లు వున్న తమిళనాడు రక్షణదృష్ట్యా నిలబడదని, ఆర్థికదృష్ట్యా స్వయం సమృద్ధము గాజాలదని చెప్పారు.

ప్రత్యేకముగా ద్రవిడనాడును కోరేవీరు ద్రవిడవాడు ప్రసక్తి ఎత్తని ఆంధ్ర, కేరళ, కర్నాటక రాష్ట్రాల తరఫున వీరు వకాల్తా పుచ్చుకొని ఎందుకు మాట్లాడుతున్నారో అర్థము గాకుండావుందని శ్రీ రెడ్డి అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, కేంద్ర మంత్రులు, రాష్ట్రమంత్రులు, తదితర కాంగ్రెసు నాయకులు స్వచ్ఛమైన తెల్లటి ఖద్దరుదుస్తులు ధరించి సేవాదళము స్వచ్ఛందసేవకులు 'యుం డా ఊంధారహే' గీతాలాపన చేస్తూ వుండగా కాంగ్రెసు అధ్యక్షుడు ఆవిష్కరించిన పతాకమునకు అభివందనము చేశారు.

"ఈ పతాక ధ్యాయన రాజకీయ స్వాతంత్ర్యమునకు మహా పోరాటము జరిపి విజయము సాధించామనీ అయితే ఆర్థికపోరాటములో విజయము పొందటము సులభసాధ్యము గాదనే సంగతిని కాంగ్రెసు కార్యకర్తలు గుర్తించాలని" కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు. ఆర్థిక అభివృద్ధిసాధనకు దీక్షతో ఐకమత్యముతో చాలా అవసరం అని చెప్పారు.

భారతీయ ప్రాచీన ఔన్నత్యమును గూర్చి ప్రస్తావించి ప్రజలు ఐకమత్యముతో, దీక్షతో పనిచేసి మరల పూర్వ పుటౌన్నత్యాన్ని సాధించడము అసాధ్యము ఏమీగాదనీ, ప్రజలు కృతనిశ్చయులతో కృషి చేసినందునే రష్యా, అమెరికాలు మహాభాగ్యవంతము గా వున్నాయనీ శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

బ్రిటన్‌లాంటి చిన్నదేశము భారత భారతిదేశాన్ని జయించినదంటే దానికి కారణము దేశములోని చిన్నచిన్న పాలకులమధ్య అంతఃకలహాలు విభేదాలే

మీనన్ అస్వస్థతకు అమెరికా ఆందోళన

ఏ సహాయం కావాలన్నా చేస్తామని స్టీవెన్సన్ హామీ

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 4:— ఐక్యరాజ్యసమితిలోని అమెరికా శాశ్వత ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవన్‌సన్ నేడు భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను కలుసుకొని ఆయన ఆరోగ్యం విషయంలో అమెరికా ప్రభుత్వపు తీవ్రాందోళనను తెలియచేశారు.

శ్రీ మీనన్ హాస్పిటల్‌లో చేరనున్నవార్త తాము విన్నామనీ, ఈ సందర్భంగా సమితిలోని అమెరికా ప్రతినిధి బృందంగానీ, అమెరికా ప్రభుత్వంకానీ చేయగలిగింది ఏమైనాఉంటే సంతోషంగా ఆ సహాయం చేయటానికి సిద్ధంగా ఉన్నాయని శ్రీ స్టీవెన్‌సన్ శ్రీ మీనన్‌కు చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ మీనన్ కృతజ్ఞత [illegible]

ఆలిఘర్ అల్లర్లలో పదిమంది మృతి: 125 మంది అరెస్ట్

నగరంలో పోలీసుల బందోబస్తు

లక్నో, అక్టోబర్ 4:

విద్యార్థుల ఎన్నికల సందర్భంలో నిన్న ఆలిఘర్‌లో జరిగిన అల్లర్లలో మరి నలుగురు చనిపోవడంతో మృతుల సంఖ్య 10 కి పెరిగింది. ఈ సందర్భంలో ఇంతవరకు 125 మందిని అరెస్టు చేశారు. నేడు కొట్లాటలేమీ జరుగకుండా, నగరం ప్రశాంతంగా వుంది.

నేడు చనిపోయిన నలుగురిలో ఒకరు రెండుతరాలమధ్య జరిగిన దౌర్జన్యంలో చనిపోయారు. నగరంలోని గ్రాండ్ ట్రంకురోడ్డుమీద కొంతమంది వ్యక్తులు నడుస్తున్న వారిపై విరుచుకుపడ్డారు. వారిలోకి ఒకరికి తీవ్రంగా గాయాలు తగిలి వెంటనే చనిపోయారు. గాయపడిన మరియొక్కరిని ఆస్పత్రిలో చేర్చారు. ఏడుగురిని అరెస్టుచేశారు. ఆలిఘర్‌కి అదనపు పోలీసుదళాలు వచ్చాయి.

పరిస్థితి ఉద్రిక్తంగా వున్నప్పటికీ పోలీసుల గట్టి బందోబస్తు చేయడం వల్ల చెప్పుకోదగ్గ సంఘటనలేవీ జరగలేదు. కర్ఫ్యూను మరొక 24 గంటలు పొడిగించారు.

కేంద్రమంత్రి శ్రీ కె. డి. మాలవియా పార్లమెంటు సభ్యులు మాలానా హిఫ్జుర్ రహ్మాన్, అన్వార్ సాదాని ప్రభృతులు నేడు ఆలిఘర్‌కు విచ్చేశారు. కేంద్రదేశీ వ్యవహారాలమంత్రి శ్రీ బి. -న్. దాతార్, విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీమాలి, రైల్వేల ఉపమంత్రి శ్రీ పీనవాజ్ ఖాన్ ప్రభృతులు రేపు బయలుదేరి వస్తారు.

భారతీయ జనసంఘ, ప్రజా సోషలిస్టు, కాంగ్రెసు, స్వతంత్ర పార్టీల నాయకులు ఈ సాయంత్రం సమావేశమయి నిన్న జరిగిన అల్లర్లను నిశితంగా ఖండిస్తూ ఉపన్యసించారు.

125 మంది అరెస్టు

నిన్న జరిగిన అల్లర్ల సందర్భంలో ఆలిఘర్‌లో ఇంతవరకు 125 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

అఖిలభారతీ విద్యార్థి కాంగ్రెసు కడోక ప్రకటనచేస్తూ విద్యార్థుల ఎన్నికల ఫలితాలు ఆలిఘర్‌లో కొన్ని వివాద సంఘటనలకు దారితీసినవనీ, విద్యార్థులే మతకలహాలకు దిగటం విద్యార్థి ప్రపంచానికే సిగ్గుచేటని విమర్శించాగ్రు.

ఈ అల్లర్లకు కారకులయిన వారిని తీవ్రంగా శిక్షించాలనీ, నగరంలో శాంతి భద్రతలు కాపాడడానికి సత్వరం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆలిఘర్ అల్లర్లలో మృతిచెందిన విద్యార్థుల సానుభూతి సూచకంగా హాస్టళ్లలో దుకాణాలు నేడు మూసివేశారు. విద్యార్థులు నినాదాలుచేస్తూ వీధుల్లో ఊరేగింపు జరిపారు.

మద్రాసులోని అన్ని కళాశాలల విద్యార్థులు నేడు సమ్మెచేశారు. నినాదాలతో ఊరేగింపు జరిపారు.

ఆగ్రాలో 144 వ సెక్షన్

అల్లర్లు జరుగుతాయని ముందు జాగ్రత్త

ఆగ్రా, అక్టోబర్ 4: బహిరంగ ప్రదేశాలలో 5 గురుకన్నా ఎక్కువ మంది గుమిగూడటం, పుకార్లను ప్రచారంచేయటం, ఆయుధాలను వెంట తీసుకొనివెళ్ళటం, ఇటికముక్కలు, యాసిడ్‌లను ప్రోగుచేయటంపై ఆంక్షవిధిస్తూ ఆగ్రా తాత్కాలిక జిల్లా మేజిస్ట్రేట్ నేడు వుత్తర్వు జారీచేశారు.

నిన్న ఆలిఘర్‌లో అల్లర్లు జరిగిన కారణంగా, తిరిగి ఎటువంటి సంఘర్షణ తలెత్తకుండా వుండేందుకు వారీ జాగ్రత్త వహించారు.

ఆకాలీ ఖైదీల విడుదలకు పంజాబ్ ప్రభుత్వ నిర్ణయం

తారాసింగ్, పతేసింగ్, యోగిరాజ్‌లపై కేసుల ఉపసంహారం

చండీఘర్, అక్టోబరు 4: దౌర్జన్యంతో సంబంధం ఉన్నవారు మినహా మిగిలిన అకాలీ ఖైదీల నందరినీ విడుదల చేయాలని పంజాబ్ ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

ఈ నిర్ణయ ఫలితంగా 614 మంది అకాలీఖైదీలు విడుదల కానున్నారని తెలుస్తున్నది.

అకాలీనాయకులు మాస్టర్ తారాసింగ్ ఫతేసింగులపైనా యోగిరాజ్ నూర్యాదేవ్‌పైనా పెట్టిన కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకుంది.

పోలీసులు గాలిస్తున్న అకాలీలు దౌర్జన్య సంబంధమైన దోంగ ఆయుధాల కేసులకు సంబంధించని వారైన పక్షంలో వారు వారంరోజులలోగా పోలీసుల స్వాధీనమై అరెస్టయితే వారిపై గల కేసును ఉపసంహరించి ఆ తరువాత విడుదల చేయగలమని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ వెల్లడించారు.

గంభీరంగెడ్డ రిజర్వాయర్

రు 1 లక్షకోసం విశాఖపట్నం దరఖాస్తు

హైదరాబాదు, అక్టోబరు 4:— గంభీరంగడ్డ రిజర్వాయరు ప్రాజక్టుకోసము విశాఖపట్నం మునిసిపాలిటీ లక్ష రూపాయలు అప్పుకోరుతూ దరఖాస్తు పంపింది.

మార్కెటు నిర్మాణము నిమిత్తము సత్యవీడు పంచాయతీ గు 10 వేలు, తాడేపల్లి మునిసిపాలిటీ గు 20 వేలు, చెత్తబండి కొనుటకు సోము పంచాయతీ రు 2 వేలు అప్పు అడుగుతున్నారు.

భారత్ ఎగుమతి

బొంబాయి, అక్టోబరు 3: 1961 ఏప్రిల్ నాటికి నాలుగునెలల్లో భారతదేశం 2070 లక్షల మీటర్ల మిల్లు వస్త్రాన్ని ఎగుమతిచేసింది. క్రిందటేడు భారతదేశం మొత్తం 6829 లక్షల మీటర్ల మిల్లువస్త్రాలను ఎగుమతి చేసింది.

వినోబాజీ అస్వస్థత

ఆందోళన అక్కర్లేదని వైద్యుల ప్రకటన

జోర్ హాట్, అక్టోబరు 4: ప్రస్తుతము ఇక్కడికి 19 మైళ్లలోని రుంజీలో మకాంచేస్తున్న ఆచార్య వినోబాభావే నిన్న ఉదయంనుండి అస్వస్థులుగా వున్నారు. భూదానసనాయకుడు ఊపిరితిత్తులకు సంబంధించినవ్యాధితో బాధపడుతున్నట్లు నిన్న సాయంత్రం 6-30 లకు సివిల్ సర్జన్ జారీచేసిన ప్రకటన ద్వారా తెలుస్తున్నది. అయితే ఆయన నుండి, శ్వాసకోశములో వైపరీత్యము ఏమీ కనబడలేదు. ఆందోళనకు ఆస్కారములేదు. అయితే అయిదు రోజులు విశ్రాంతి తీసుకొనవలసిందిగా ఆయనకు సలహా ఇచ్చారు.

పిల్ సారీ జిల్లా (అస్సాం) లో పాదయాత్ర చేస్తున్న ఆచార్యభావేకు నిన్న ఖోనామఖ్ ప్రాంతంలో హఠాత్తుగా స్పృహతప్పింది. అయితే వెంటనే ఆచార్య భావేను జాంజి హైస్కూల్‌లోని ఆయన శిబిరానికి చేర్చారు. డాక్టర్ సిబల్ నేతృత్వాన పరీక్షించారు. టెంపరేచర్ నిన్న సాయంత్రం 100.4 డిగ్రీలుందని వైద్యులు ప్రకటించారు.

సమితి కార్యదర్శి వ్యవస్థ: రష్యా వైఖరిలో కొత్తమార్పు

ఆఫ్రేషియా రాజ్యాల ప్రతిపాదన బలపరచడానికి అంగీకారం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 4: ఐక్యరాజ్యసమితి కార్యదర్శి వ్యవస్థను పునర్నిర్మించాలనే తమ ప్రతిపాదనను ప్రస్తుతానికి విరమించినట్లు సోవియట్ రష్యా వర్గాలు నేడు వెల్లడించాయి.

కార్యదర్శి వ్యవస్థ విషయంలో అఫ్రో ఏషియన్ ప్రతిపాదనను రష్యా ఆమోదించగలదని కూడ ఈ వర్గాలు వెల్లడించాయి.

కార్యదర్శి వ్యవస్థ పునర్నిర్మాణాన్ని గురించి రష్యా చేసిన ప్రకటనను ఆఫ్రో ఏషియన్ ప్రతినిధులు అవగాహన చేసుకున్నందున ఈ వర్గాలు కృతజ్ఞత వెల్లడించాయి.

ఇదిలా ఉండగా ఈ విషయంలో ఆమోదయోగ్యమైన మార్గాన్ని రూపొందించడానికి భారత ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ లాబీలో ఇంకా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.

గోవా రాజకీయ మహాసభ

నవంబర్ 25, 26 ల్లో బొంబాయిలో ఏర్పాటు

బొంబాయి, అక్టోబరు 2: గోవా రాజకీయసభ కేంద్రపంథం సభి రెండవ సమావేశాన్ని బొంబాయిలో నవంబరు 25, 26 తేదీలలో జరపటానికి నిశ్చయించింది.

ఈ సందర్భంలో అధ్యక్షుడు, శ్రీ ఎ. సారీస్ ఒక ప్రకటన చేస్తూ గోవాకు సత్వరం స్వేచ్ఛ లభింపజేయటానికి గోవాప్రజలు తీవ్ర చర్యలు తీసుకోవున్న ఈ శుభ తరుణంలో ముందుగా వారంలో ఒకచోట సమావేశమై పరస్పరం అర్థం చేసుకుని అన్యోన్యతతో కృషి చేయటం అవసరమని హెచ్చరించారు.

భారతదేశానికి పెట్టుబడి సహాయం

అమెరికన్ బ్యాంకర్లకు మొరార్జీ విజ్ఞప్తి

న్యూయార్క్, అక్టోబరు 2: భారతీయ పెట్టుబడుల సలహా కేంద్రానికి ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు న్యూయార్క్‌లో ప్రారంభోత్సవం చేశారు.

సోదరప్రజాస్వామ్యమైన భారతదేశం ఆర్థికాభివృద్ధికృషిలో ప్రముఖ పాత్ర వహించవలసిందిగా అమెరికన్ బ్యాంకర్లకు, పెట్టుబడిదారులకు, శ్రీ దేశాయ్ ఈ సందర్భంలో విజ్ఞప్తి చేశారు. గాంధీజీ పవిత్ర ఆశయాల సిద్ధికి చేయవలసినది ఎంతయినా వున్నదని, ఆయన జన్మదినం ఈ కేంద్రం ప్రారంభోత్సవం కలిసిరావడం విశేషమని పేర్కొన్నారు. న్యూఢిల్లీ, న్యూయార్క్‌లలో ఈ కేంద్రాలు ప్రారంభించడం భారత్ ప్రయివేటు పరిశ్రమ అభివృద్ధిలో ప్రధాన ఘట్టమని మూచించారు. విదేశ పెట్టుబడిదారులపట్ల ఎట్టి వివక్షతనూ చూపలేమని హామీ ఇచ్చారు. సంయుక్తంగా వాణిజ్యం ప్రారంభించి నిర్వహించడానికి విస్తృత అవకాశాలు కలవన్నారు. గత పదేళ్లుగా ప్రయివేటురంగం భారతదేశంలో బాగా వృద్ధిచెందిందన్నారు. శ్రీ జి. యల్. మేహతా స్వాగతమన్నారు.

సిమ్లా ఝూఝూల మధ్య రైళ్ల రాకపోకలు బంద్

కలకత్తా, అక్టోబర్ 3: భారీ వర్షాలు మూలంగా కిపుల్ ఝూఝూల మధ్య (హూంఘీల్ జిల్లా) కొండలు విరిగిపడ్డందున, రైలుమార్గం పరదలమయమయిందున మెయిన్ లైన్‌పై నడిచే రైళ్లకు తీవ్ర ఆటంకం కల్గింది.

శంకర్స్ పిల్లి బాలల చిత్రప్రదర్శనం బహుమతి ఉత్సవాలకు ఆనంద్ అధ్యక్షత వహించి సక్రమంగా నిర్వహించారు. ప్రధానమంత్రి అతనిని అభినందించారు

రాష్ట్రవార్తలు

లక్ష్మీపురంలో గ్రామ సహాయక శిక్షణశిబిరం

ఉదయగిరి పంచాయతీ అధ్వర్యమున లక్ష్మీపురంగ్రామంలో క్రిందటనెల 19 నుండి మూడువారాల గ్రామ సహాయకుల శిక్షణశిబిరం నిర్వహించబడినది. మొదటిరోజు కార్యక్రమమున శ్రీ ఎ. పిచ్చయ్య (కావలి ఆర్. డి. ఒ.) పతాకాన్ని ఎగురవేశారు. జిల్లా కలెక్టరు శ్రీ మజహరుల్ హక్ సభకు అధ్యక్షత వహించారు.

శిబిర కార్యక్రమాల సందర్భంగా జరిగిన సభల్లో శ్రీయుతులు పి. మల్లికార్జునం నాయుడు, ఎ. పిచ్చయ్య, షేక్ మౌలా సాహెబ్ (ఎం. ఎల్. ఎ.), మజహరుల్ హక్ (కలెక్టరు), డి. ఎ. శర్మ, జి. లక్ష్మీనారాయణ, జి. వెంకటకృష్ణయ్య, ఎస్. రహీంజాన్, ఎస్. శాంతమ్మ, కె. వి. వెంకటరత్నం, పి. వి. సుబ్బయ్య, కె. వెంకటేశ్వర్లు, ఎస్. కె. జానీసాహెబ్, సుబ్బరామిరెడ్డిగార్లు శిక్షణశిబిరం ఉద్దేశాలు, తదితర విషయాలపై ఉపన్యసించారు. క్రియాశీలురు అబ్దుల్ ఖాదర్, కె. వి. రామయ్య, పి. వి. సుబ్బయ్య (బి. డి. ఒ.) గార్లు వందన సమర్పణజేశారు.

గ్రామస్థులు శ్రమదానంతో ఫర్లాంగు రోడ్డు వేశారు. రోడ్డు నిర్మాణ కార్యక్రమానికి శ్రీ కె. వెంకటేశ్వర్లు ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి సుభద్రాసింగ్, ఆధ్వర్యమున జరిగిన ఆటల పోటీలలో గెల్చిన పిల్లలకు శ్రీ టి. వి. చలమారెడ్డి (సమితి అధ్యక్షులు) బహుమతులు పంచారు. గ్రామ యువజనులు స్వయంకృషితో నిర్మించబడిన పురమందిరానికి సమితి అధ్యక్షులు శంకుస్థాపన చేశారు.

డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు షష్టిపూర్తి ఏర్పాట్లు

రాజమండ్రి, సెప్టెంబరు 28: రాజమండ్రిలోని హిందీ ప్రచారకులూ, హిందీ విద్యాలయాల ప్రతినిధులూ శ్రీ గణపతిరాం త్రివేది అధ్యక్షతన సమావేశమై అక్టోబరు 22 తేదీని డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు షష్టిపూర్తి ఉత్సవం జరిపి, వారిని సన్మానించాలని నిశ్చయించారు. అందుకుగాను శ్రీ కప్పుగంతుల సత్యనారాయణ (హిందీ ప్రచారక విద్యాలయ ప్రధానాచార్యులు), శ్రీ మెరపల సన్యాసిరావు సమావేశకర్తలుగా ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు. (స్వ. వి.)

అనంతపురంజిల్లాలో దుర్భరక్షామం

ప్రజలవలస : కరువుపనులకు 4 తాలూకాల విజ్ఞప్తి

రాయదుర్గము, అక్టోబరు 3:— "వర్షము పడక తాడిపత్రి తాలూకాలో పైర్లు పూర్తిగా ఎండిపోయిన సంగతి అందరకూ తెలిసినదే. గనుక ఈ తాలూకాను క్షామప్రాంతంగా ప్రకటించి, రోడ్డుపనులు, బావుల త్రవ్వకంలాంటి కరువుపనులు ప్రారంభించ వలసిందిగాను, పశుగ్రాసము డిపోలు, గంజి కేంద్రాలు, చౌకధర దుకాణాలను ఏర్పాటు చేయ వలసిందిగాను ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేస్తున్నాము" అని తాడిపత్రి పురపాలకసంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది. తీర్మానమును శ్రీ కె. రంగయ్య ప్రతిపాదించగా శ్రీ జి. శ్రీనివాసరావు బలపరచారు.

అనంతపురం జిల్లాలోని రాయదుర్గము, కల్యాణదుర్గము, ధర్మవరం తాలూకాలో తీవ్ర క్షామపరిస్థితు లేర్పడినవని శాసనసభ సభ్యుడు శ్రీ ఎన్. సి. శేషాద్రి (కాం) నేడు ప్రకటించారు.

"మనుషులకు ఆహారం, పశువులకు గ్రాసంలేక ప్రజలు గుంపులు గుంపులుగా యితర ప్రాంతాలకు వలసపోతున్నారు. ముంగారి పైర్లు పూర్తిగా దెబ్బతిన్నవి. గత మూడు నెలల నుంచి ఒక్క చినుకు కూడా పడనందున ముంగారి పంటకు విత్తనం పనుతుందనే ఆశలేదు. రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ రాజు పర్యటించి పోయినా యీ ప్రాంతాన్ని క్షామ ప్రాంతాల్లో చేర్చకపోవడము ఆశ్చర్యంగా వుంది.

పరిస్థితి యింకా జెడకుండా మూడేరుకు వెంటనే కరువుపనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నాను." అని శ్రీ శేషాద్రి ప్రకటనలో పేర్కొన్నారు.

అవినిగడ్డ మున్సఫ్‌కోర్టు తిరిగి బందరుకు మార్పు

బందరు, సెప్టెంబరు 30: తొమ్మిదిమాసాలక్రితం ఇక్కడి మున్సఫ్ (జిల్లా) కోర్టును అవినిగడ్డకు మార్చటం జరిగింది. నూరవ 1-10-61 నుండి బందరుకు మార్చుతూ ప్రభుత్వం తంతిద్వారా నేటి సాయంత్రం జిల్లాకోర్టుకు ఉత్తర్వులు పంపింది.

బందరుకు మార్పుచేయాలని కోర్టు మార్చినప్పటినుంచి న్యాయవాదుల సంఘం ఆందోళన చేశారు. ఓపర్యాయం రాయభార బృందంలో ప్రముఖన్యాయవాది శ్రీ పర్వా సూర్యనారాయణగారు ఆంధ్రప్రదేశ్ శాసనసభా ప్రాంగణంలో దివంగతులైనారు. అంతేగాక ఆరుగురు శాసన సభ్యులుకూడా అవినిగడ్డకు జిల్లా మున్సఫ్ కోర్టు మార్చినందుకు తమ అసమ్మతి తెలియజేశారు.

కర్నూలుజిల్లాలో సత్వరం క్షామనివారణకు చర్యలు

ప్రభుత్వానికి జిల్లాపరిషత్తు విజ్ఞప్తి

కర్నూలు, అక్టోబరు 1: కర్నూలు జిల్లాలో క్షామ పరిస్థితు లేర్పడినవి తాలూకాల్లో వెంటనే క్షామ నివారణ సహాయ కార్యక్రమాలు ప్రభుత్వం ప్రారంభించాలని సూచిస్తూ జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం నిన్నటి రోజున అధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి అధ్యక్షతన సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ విజయభాస్కరరెడ్డి శాసనసభ్యులు శ్రీయుతులు సి. పి. తిమ్మారెడ్డి, బి. వి. సుబ్బారెడ్డి, యస్. కె. లింగం, కె. రామిరెడ్డి జి. వెంకటరెడ్డి, పరిషత్తు సభ్యులు కె. వెంకటశెట్టి, ఐ. తిమ్మారెడ్డి, కె. సి. తిమ్మారెడ్డి ఇంకా తదితరులు తమ తమ తాలూకాల్లోని క్షామ పరిస్థితులను గురించి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే భూమిశిస్తును బుణాలను వసూలు చేయడాన్ని కొంతకాలం వరకు వాయిదా వేయాలనీ, ఎరువులు కొనడానికి, బావులు త్రవ్వడానికి రైతులకు కొంత ధనాన్ని బుణంగానూ మరికొంత ధనాన్ని సబ్సిడీగానూ, కేటాయించాలనీ, మరీ పేదవారికి శాశ్వతంగా పనులు కల్పించాలనీ కూడా తీర్మానించారు. కర్నూలుజిల్లాలో గతిమాసం నుండి బాగా తగ్గి వర్షాలు రావందున పేరుశెనగ, కొర్ర, జొన్న పంటలు వెండిపోయినవనీ ఆళ్లగడ్డ తాలూకాలో కె. సి. కెనాలు నీరు కాలువలనంతా ప్రవహించడం లేదనీ తెల్పారు.

ఈ సంవత్సరం జిల్లాలో కొత్తగా దాదాపు 32 మాధ్యమిక బాల, బాలికల పాఠశాలలను ప్రారంభించారు. జిల్లాపరిషత్తు అతిథిగృహ నిర్మాణానికి రు 27:25 నిష్పత్తి ప్రకారంతో రు 50 వేలు విలువగల భవనాన్ని నిర్మించేందుకు తీర్మానించారు. పండికొట్కూరు తాలూకాలోని పారుమంచాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికై రు 58,800/-లు మంజూరైనది.

కొమరోలు, గలిజరుగుళ్ల రహదారిని కలిపే చింతలపల్లి నుండి సింగారపల్లి వరకు మెటలు రహదారిని నిర్మించేందుకు "ఇతర రహదారులు నూతన పనులు" ప్రణాళిక క్రింద నంద్యాల హైవేసు శాఖాధికారుల ఎస్టిమేటు ప్రకారం రు 3,72,000/- లు మంజూరు చేశారు. 1961-62 సంవత్సరానికి సమాన నిధినుండి జిల్లాలోని నాన్ బ్లాకులకు, పంచాయితీ సమితులకు రు 1,62.236/- నిర్మాణానికై రాష్ట్ర ప్రభుత్వ పట్టణ ప్లానింగ్ శాఖాధికారి కర్నూలు జిల్లా పరిషత్తుకు రు 2,05,600/- లు ధనాన్ని 1961-62 సంవత్సరానికి కేటాయించారు.

తిర్వాతి జిల్లాలో ఖరీఫ్ పరిశీలనలు పంచాయితీ సమితి ప్రాంతాలలో స్థాపించుటకు ప్రజలు సహకారపద్ధతిపై పనులు చేయమని జిల్లా అసిస్టెంటు డైరెక్టరును పద్ధతిప్రకారం కోరినప్పటికి వాక్షికంగా, ప్రవరిస్తామన్నాడని జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ మదూరి సుబ్బారెడ్డి, డోన్ సమితి అధ్యక్షులు శ్రీ కె. వెంకటశెట్టి, నంది కొట్కూరు సమితి అధ్యక్షులు శ్రీ బి. తిమ్మారెడ్డి ఆరోపించగా దానిపై అధ్యక్షులు ఈ కారణాలకు సరియైన సమాధానాలు వచ్చే సమావేశంలో తెలియజేయవలసిందిగా అసిస్టెంటు డైరెక్టరును కోరారు.

రోజంతా హాయిగా వుండేటందుకు

హిమాలయా బుకే

టాల్కం పౌడరు

దేనిన తాజాతనం రోజంతా మీతో వుంటుంది .... దాని సువాసన మిమ్మల్ని వీడదు. కుటుంబంలో అందరికీ ఇది అత్యుత్తమ టాల్కం.

ఇది అత్యుత్తమ మైన టాల్కం

ఇపుడు సొగసైన కొత్త డబ్బాలో

లండన్‌లోని బ్రాడ్‌మిక్ తరవున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్‌చేత భారతదేశంలో తయారు చేయబడింది. HBP. 5-X52 TL



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press. 6 &7 Thambu Chetty Street, Madras-1 Editor : S.Sambhu Prasad, Phone : Madras. 2544 21747 & Hyderabad 5703.